జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 124 | హైదరాబాద్, ఫిబ్రవరి 24 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# మల్లన్న ఒడికి గోదావరి జలాలు



## మల్లన్నసాగర్ లోకి నీటిని విడుదల చేసిన కేసీఆర్

## సీఎం కేసీఆర్‌తో ఎమ్మెల్యే రఘునందన్ మాటా మంతీ

## దేశం దారి తప్పుతోంది.. : కేసీఆర్

కాళేశ్వరం: కాళేశ్వరం ప్రాజెక్టులో అతిపెద్ద రిజర్వాయ్ అయిన మల్లన్న సాగర్ లోకి నీటిని విడుదల చేశారు సీఎం కేసీఆర్. ప్రత్యేక పూజల అనంతరం స్విచ్చాన్ చేసి నీటిని రిలీజ్ చేశారు. రిజర్వాయర్ ను జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు ఉన్నారు.రాష్ట్రంలోని ఎస్సారెస్పీ తర్వాత అతిపెద్ద రిజర్వాయర్ మల్లన్న సాగర్. సిద్దిపేట జిల్లా తొగుట,కొండపాక మండలం సరిహద్దులో దీనిని నిర్మించారు. 8 గ్రామాలతో పాటు మొత్తం 14 శివారు గ్రామాలు పాక్షికంగా ముంపునకు గురయ్యాయి. దీని సామర్థ్యం 50 టీఎంసీలు. సిద్దిపేట జిల్లాలోని రంగనాయక సాగర్ నుంచి సొరంగం ద్వారా తుక్కాపూర్ పంప్ హౌస్ కు చేరిన గోదావరి జలాలను మల్లన్న సాగర్ లోకి ఎత్తిపోస్తారు. ఈ రిజర్వాయర్ తో మొత్తంగా ఉమ్మడి మెదక్ తో పాటు ఉమ్మడి నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లోని దాదాపు 11.29 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. ఈ రిజర్వాయర్ కు 5 తూములు(స్లూయిజ్ లు) ఉన్నాయి. వీటి ద్వారా కొండపోచమ్మ, గంధమల్ల రిజర్వాయర్ కు, సింగూర్ ప్రాజెక్టుకు, తపాస్ పల్లి రిజర్వాయర్ కు,మిషన్ భగీరథకు నీటిని తరలిస్తారు. అంతేగాకుండా హైదరాబాద్ తాగునీటి కోసం 20 టీఎంసీలు, పారిశ్రామిక అవసరాల కోసం16 టీఎంసీలు వాడుతారు.

### సీఎం కేసీఆర్‌తో ఎమ్మెల్యే రఘునందన్ మాటా మంతీ

మల్లన్నసాగర్‌లో జలదృశ్యంతో పాటు మరో అద్భుతమైన రాజకీయ దృశ్యం ఆవిష్కృతమైంది. మల్లన్న సాగర్‌కు వ్యతిరేకంగా మొదట్నుంచీ పోరాడిన బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు సీఎం కేసీఆర్‌తో కలిసి ఈ రిజర్వాయర్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొనడం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. మల్లన్న సాగర్ పనులప్రారంభం మొదలు నిన్న మొన్నటి వరకు ఈ ప్రాజెక్టుపై రఘునందన్ రావు తీవ్రవిమర్శలు గుప్పించారు.

### దేశం దారి తప్పుతోంది..

దేశ రాజకీయాలపై మరోసారి సంచలన కామెంట్స్ చేశారు సీఎం కేసీఆర్. దేశం దారి తప్పుతోందన్నారు. దుర్మార్గమైన పనులు దేశంలో జరుగుతున్నాయని విరుచుకుపడ్డారు సీఎం కేసీఆర్ . బుధవారం మల్లన్నసాగర్ ప్రారంభోత్సవం అనంతరం ప్రసంగించారు. కర్నాటకలో మతకల్లోలాలు రేపారని ఆరోపించారు. ఆడపిల్లలు అక్కడ చదవాలంటేనే భయపడుతున్నారని.. (మిగతా 2లో..)

# పెండింగ్ చలాన్లు ఉన్నవారికి పోలీస్ శాఖ..గుడ్ న్యూస్



హైదరాబాద్ : ట్రాఫిక్ చలాన్లతో రోడ్డు మీదికి వెళ్లాలంటేనే వణికిపోతున్న వాహనదారులకు గుడ్ న్యూస్ చెప్పారు తెలంగాణ పోలీసులు . పెండింగ్ చలాన్లను రాబట్టేందుకు భారీ ఆఫర్లు ప్రకటించారు. ప్రత్యేకించి టూవీలర్లపైన భారీ డిస్కౌంట్ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న చలాన్లపై ద్విచక్రవాహనదారులకు 75శాతం డిస్కౌంట్ కల్పించారు. కార్లకు 50శాతం, ఆర్టీసీబస్సులకు 30శాతం, తోపుడు బండ్లకు 20శాతం ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నట్లు ప్రకటించారు. పెండింగ్ చలాన్లను ఆన్‌లైన్, మీ సేవా సెంటర్లలో చెల్లించవచ్చని తెలిపారు. మార్చి1 నుంచి 30 వరకు నెలరోజులపాటు చలాన్ల క్రియరెన్స్ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో 600 కోట్ల రూపాయలకు పైగా పెండింగ్ చలాన్లు పేరుకుపోయినట్లు చెబుతున్నారు ఉన్నతాధికారులు. పెండింగ్ చలాన్లు క్లియర్ చేసేందుకే ఈ కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చామని చెబుతున్నారు. ఈ ప్రతిపాదన వర్కవుట్ అవుతుందని అంచనా వేస్తున్నారు. వాహనదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని.. పెండింగ్ చలాన్లను క్లియర్ చేసుకోవాలని సూచిస్తున్నారు. పెండింగ్ చలాన్ల విషయంలో ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయంపై హర్షం ప్రకటిస్తున్నారు వాహనదారులు. ఇది కచ్చితంగా గొప్ప ఆఫర్ అంటున్నారు.

# ‘దిశ’ ఎన్‌కౌంటర్ విచారణ వాయిదా

## సిర్పూర్కర్’ నివేదికను పరిశీలిస్తాం: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, : దేశవ్యాప్తంగా సంచలనం రేపిన హైదరాబాద్ ‘దిశ’ నిందితుల ఎన్‌కౌంటర్ కేసులో జస్టిస్ సిర్పూర్కర్ కమిషన్ సమర్పించిన నివేదికను పరిశీలించాకే తదుపరి విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. 2019 డిసెంబరు 6న దిశ అత్యాచార నిందితులు నలుగురు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. విచారణ సమయంలో పోలీసులపై కాల్పులు జరపడం వల్ల ఎన్కౌంటర్ చేసినట్లు అప్పటి పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ ఛైర్మన్గా సిట్ ఏర్పాటైంది. ఈ ఎన్‌కౌంటర్‌పై ఆరోపణలు వెల్లువెత్తడంతో నిజనిర్ధారణ జరిపేందుకు 2019 డిసెంబర్‌లో జస్టిస్ సిర్పూర్కర్ కమిషన్ను సీజేఐ బెంచ్ ఏర్పాటు చేసింది. ఎన్‌కౌంటర్ జరిగిన విధానాన్ని తెలుసుకునేందుకు కమిషన్ క్షేత్రస్థాయిలో పర్యటించింది.నిందితుల కుటుంబ సభ్యులు, ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులు సహా సంబంధిత అధికారులను విచారణ జరిపింది. పోస్టుమార్టం, ఫోరెన్సిక్ నివేదికలు పరిశీలించింది. 57 మంది సాక్షులను విచారించినట్లు నివేదికలో పేర్కొంది. 47 రోజుల పాటు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపిన సిర్పూర్కర్ కమిషనర్ (మిగతా 2లో..)

# ఈడీ కస్టడీకి నవాబ్ మాలిక్




ముంబై: మనీలాండరింగ్ కేసులో ఎన్సిపి నేత, మహారాష్ట్ర మంత్రి నవాబ్ మాలిక్‌ను ఈడీ కస్టడీకి కోరింది. మంత్రిని 14 రోజుల కస్టడీకి ఇవ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోరింది. ఇవాళ నవాబ్ మాలిక్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. దావూద్ ఇబ్రహీం, ఆయన అనుచరుల కార్యకలాపాలకు సంబంధించిన కేసులో మాలిక్‌ను అరెస్ట్ చేశారు. ప్రత్యేక పీఎంఎల్‌ఏ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు విచారణకు సంబంధించి బుధవారం ఉదయం 6 గంటలకు నవాబ్ మాలిక్ ఇంటికి చేరుకున్న ఈడీ అధికారులు.. ఓ గంట సేపు ప్రశ్నించిన అనంతరం 7:30 నిమిషాలకు ఈడీ కార్యాలయానికి తీసుకెళ్లి ప్రశ్నించారు. అయితే ఆ సమయంలో నవాబ్ మాలిక్ ఈడీకి సహకరించలేదని సమాచారం. అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్‌తో పాటు పరారీలో ఉన్న ఉగ్రవాద ఫైనాన్సర్ దావూద్ ఇబ్రహీం, అతని సోదరుడు అనీస్, ఇక్బాల్, సహాయకుడు చోటా షకీల్, ఇతరులపై నమోదైన కేసులో ఈడీ ముందు హాజరు కావాలని నవాబ్ మాలిక్‌కు ఇదివరకే సమన్లు జారీ అయ్యాయని సమాచారం. ఈ విషయమై గత వారం ఈడీ వివిధ ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఈడీ దాడుల ఆధారంగా ఎన్ఐఏ కేసు నమోదు చేసింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించినందుకు నవాబ్ మాలిక్‌ను ఈ విధంగా టార్గెట్ చేశారని ఎన్సీపీ అధినేత శరద్ పవార్ అన్నారు.

# ఉక్రెయిన్‌లో ఎమర్జెన్సీ

## ఉక్రెయిన్ - రష్యా ఉద్రిక్తతల మధ్య కీలక నిర్ణయం



ఉక్రెయిన్: ఉక్రెయిన్ లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. రష్యా- ఉక్రెయిన్ ల మధ్య కొన్ని వారాలుగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ రెండు దేశాల మధ్య యుద్ధం తప్పకపోవచ్చని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. ఇప్పటికే లక్షకు పైగా రష్యా సైనికులు ఉక్రెయిన్ సరిహద్దుల్లో మోహరించి ఉన్నారు. మరోవైపు ఉక్రెయిన్ లో రష్యా అనుకూల తిరుగుబాటుదారులు, ఉక్రెయిన్ సైన్యానికి మధ్య కాల్పులు జరుగుతున్నాయి. నిన్న ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసరంగా సమావేశమయి రష్యా- ఉక్రెయిన్ పరిణామాలపై చర్చించింది. ఇదిలా ఉంటే ఉక్రెయిన్ తాజాగా జాతీయ ఎమర్జెన్సీని ప్రకటించింది. రష్యా నుంచి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఉక్రెయిన్ భద్రతా మండలి జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఉక్రెయిన్ లోని డోనెట్స్క్ మరియు లుహాన్స్క్ ప్రాంతాలు కాకుండా మిగతా ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితిని విధించారు. అత్యవసర పరిస్థితి 30 రోజుల పాటు కొనసాగుతుందని అధికారులు తెలిపారు.



## పార్స్ పూతలపట్టు నియోజకవర్గ అనుబంధ విభాగానికి అధ్యక్షుడిగా కొడకల్లి నటరాజా నియామకం



ఫిబ్రవరి 23 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) చిత్తూర్ జిల్లా పూతలపట్టు నియోజకవర్గం అనుబంధ విభాగానికి అధ్యక్షులుగా కొడకల్లి నటరాజా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ కట్టా రమాదేవి పార్స్ అనుబంధ విభాగమైన చిత్తూర్ జిల్లా పూతలపట్టు నియోజకవర్గ విభాగానికి అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షులుగా కొడకల్లి నటరాజా, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొడకల్లి నటరాజాను పార్స్ నేషనల్ కన్వీనర్ కటికల శివభాగ్యరావు బహుజన మరియు సిడబ్ల్యూసి మెంబర్ గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు. కొడకల్లి నటరాజా నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

## రైతుల సమస్యలు తీర్చాలి



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి23: తోట్లవల్లూరు మండల పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి రైతులు పండించిన ధాన్యం గిట్టు బాటు ధరలు పడకపోవటం రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై మీడియా సమావేశం నిర్వహించిన పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ వర్ల కుమార్ రాజా మీడియా సమావేశంలో మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# స్పందించారు సరే.. చర్యలేవీ..?

- "రాళ్ళ వాగును మింగేస్తున్నారు" వార్తకు స్పందించిన అధికారులు
- వాగు సరిహద్దు నుండి 33 అడుగుల మేర బఫర్ జోన్ గా గుర్తించి నట్లు వెల్లడి
- బఫర్ లో వెలిసిన కట్టడాలపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానిక ప్రజలు

**ఈ నెల 22న ప్రజాపాలన దిన పత్రిక లో ప్రచూరించబడ్డ " రాళ్ళ వాగును మింగేస్తున్నారు " అనే వార్త కథనానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నీటిపారుదల శాఖ సబ్-డివిజన్, జిల్లా అధికారులు స్పందించారు. వాగు సరిహద్దు నుండి 33 అడుగుల మేర బఫర్ జోన్ గా గుర్తించి, సరిహద్దు పట్టాదారు లకు తెలిపినట్లు పేర్కొన్నారు. ఐతే బఫర్ జోన్ లో అక్రమ కట్టడాలపై స్పష్టత రావలసి ఉంది."""**






మంచిర్యాల బ్యూరో , ఫిబ్రవరి 23, ప్రజాపాలన:జిల్లా నడి బొడ్డు న ,, మంచిర్యాల శివారు లోని బై పాస్ రోడ్డు ను అనుకొని రాళ్ళ వాగు వరకు ఉన్న సర్వే నెంబర్ 199,194.. లతో పాటు మరికొన్ని సర్వే నెంబర్లలో రాళ్ళ వాగు సరిహద్దులను ఆక్రమించుకుని వాగులో మట్టి నింపుతూ, సిమెంట్ కాంక్రీట్ నిర్మాణాలతో శ్వాస్వత సరిహద్దు ఏర్పాటు చేసుకుంటున్న విషయాన్ని ఈ నెల 22న ప్రజాపాలన దిన పత్రిక లో ప్రచూరించడమైనది. ఈ కథనం పై స్పందించిన ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. నీటిపారుదల , రెవెన్యూ శాఖలు 29 ఫిబ్రవరి 2021న సంయుక్తంగా స్థలాన్ని పరిశీలించి, సర్వే నెం. 199 స్థలంలో రాళ్లవాగు సరిహద్దును గుర్తించినట్లు నివేదించారు. అలాగే పట్టాదార్‌ను స్ట్రీమ్‌లోకి ప్రవేశించవద్దని సూచించ బడినట్లు పేర్కొన్నారు. భవనాల నిర్మాణం, ఏదైనా శాశ్వత నిర్మాణాల సమయంలో రాళ్లవాగు వాగు సరిహద్దు నుండి 33 అడుగుల మేర బఫర్ జోన్‌ను నిర్వహించాలని పట్టాదార్‌కు సూచించబ డిందని తెలిపారు.

**నోటీసులు ఇస్తే సరిపోతుందా...?**

వార్తా కథనం పై అధికారులు వివరణ సంతృప్తి గా లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. బఫర్ ఏరియా గా గుర్తించిన ప్రాంతంలో అక్రమ కట్టడాలు వెలిశాయా...? లేదా అనే దానిపై స్పష్టత లేదు. ఒక వేళా అక్రమ కట్టడాలను గుర్తిస్తే తీసుకున్న చర్యలు వివరించవలసి ఉంది. అవేమీ తెలపకుండా బఫర్ ఎరియా ను గుర్తించాం కానీ ఆక్రమ నిర్మాణం లకు సంబందంలేదని చేతులు దులుపుకో వడం పైనే అనుమా నాలు వ్యక్తమవుతు న్నాయి.

**హద్దులు మీరారా..? సరిహద్దుల్లో ఉన్నారా..!**

రాళ్ళవాగు బఫర్ జోన్ లో అక్రమ సరిహద్దులు వెలిశా యని , బఫర్ అన్యా క్రాంతానికి గురై యుందని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. ఐతే బఫర్ లో హద్దులు మీరారా..? సరిహద్దు ల్లో ఉన్నారా..! అనే అంశంపై అయోమయం నెలకొంది. వాగు ఇరువైపులా ఈ అక్రమణలు జరిగినట్లు విమర్శలు వస్తున్న నేపథ్యంలో వాస్తవాలు తెలుపాల్సిన బాధ్యత అధికారుల పై ఉంది. ఇప్పటి కైనా పక్క గా సరిహద్దు లు గుర్తించడమే కాకుండా ప్రజలకు తెలిసేలా సూచికలు ఏర్పాటు చేయవలసి ఉంది. అదేవిధంగా గుర్తించిన బఫర్ లో మొక్కలు నాటి వాటిని రక్షించాలి. దీంతో వరదలు వచ్చినపుడు భూమి కోతకు గురికాకుండా ఉంటుంది. ఈ బఫర్ ఏరియా ను సుందరీకరించి చక్కటి వాతావరణాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD DEPARTMENT

From:
Sri M.Khumaar, B.Tech
Deputy Executive Engineer, I&CADD,
Irrigation Sub- Division No.1
Mancherial.

Lr.No. DEE/ISD.No1/MNCL/186 Date: 22-02-2022

Sir/Madam,

Sub:- Minor Irrigation - Mancherial- Regarding Paper Clipping in Praja Palana Daily with article name "Ralla Vaagunu Mingestunnaru" Dated 22-02-2022 - Rejoinder Submission -regd.

Ref:- 1.Lr.No. DEE/ISD.No1/MNCL/441, Date: 29-03-2021
2.Joint Survey conducted by Irrigation and Revenue Departments Rallavagu, Mancherial (v) on 29-03-2021.

With reference to the subject cited above, it is to inform that news published in Paper Clipping Praja Palana Daily with article name as "Ralla Vaagunu Mingestunnaru" Dated 22-02-2022.

Further it is to submit that the Irrigation and Revenue departments have jointly inspected the site on 29-03-2021 and reported vide reference 1st cited above , the encroachments were removed and demarcated the boundary of Rallavagu in Sy.NO.199 ... site. Also the pattadar is instructed not to enter into the stream, and served with a Notice. The pattadar is also instructed to maintain the buffer zone of 33 feet from the boundary of Rallavagu Stream during construction of Buildings/any permanent constructions.

This is submitted for kind information.

Yours faithfully,

Deputy Executive Engineer,
Irrigation Sub-Division ,No.1
Mancherial



## 'దిశ' ఎన్‌కౌంటర్ విచారణ వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది జనవరి 30న నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. ప్రస్తుతం తెలంగాణా ఆర్టీసీ ఎండీగా పని చేస్తున్న వీసీ సజ్జనార్ బుధవారం విచారణకు హాజరయ్యారు. ఇకపై కేసు విచారణలో జాప్యాన్ని అంగీకరించబోమని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఎలాంటి మధ్యంతర దరఖాస్తులను స్వీకరించేది లేదని పేర్కొన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికను పూర్తి స్థాయిలో పరిశీలించాకే విచారణ జరపనున్నట్లు సీజేఐ ధర్మాసనం వెల్లడించింది.

## చిత్తూర్ జిల్లా సత్యవేడు అసెంబ్లీ అధ్యక్షుడిగా యెరిచెర్ల శరత్ బాబు నియామకం



ఫిబ్రవరి 23 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) చిత్తూర్ జిల్లా సత్యవేడు నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షులుగా యెరిచెర్ల శరత్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ కటికల శివభాగ్యరావు బహుజన, యెరిచెర్ల శరత్ బాబును చిత్తూర్ జిల్లా సత్యవేడు అసెంబ్లీ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షులుగా యెరిచెర్ల శరత్ బాబు, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా యెరిచెర్ల శరత్ బాబు ను సిడబ్ల్యూసి మెంబర్ గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు. యెరిచెర్ల శరత్ బాబు నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

## మల్లన్న ఒడికి .. గోదావరి జలాలు

(మొదటి పేజీ తరువాయి)

**సీఎం కేసీఆర్‌తో ఎమ్మెల్యే రఘునందన్ మాటా మంతీ**

ఇవాళ జరిగిన ప్రారంభోత్సవంలో సీఎం కేసీఆర్ పక్కనే దర్శనమివ్వడం రాజకీయ విశ్లేషకుల్ని సైతం ఆశ్చర్యపోయేలా చేస్తోంది. అంతేకాదు, అక్కడ వారి మధ్య సంభాషణ.. మాటామంతీ కలివిడిగా మెలిగిన తీరు.. ఔరా అనిపించేలా ఉన్నాయి. ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్‌తో రఘునందన్ డిస్కస్ చేయడం.. ఇదంతా ఆసక్తికరంగా అనిపించింది. ప్రొటోకాల్ ప్రకారమే రఘునందన్ వచ్చారని అనుకున్నా ఈ స్థాయిలో కార్యక్రమంలో రఘునందన్ కలిసిపోవడం ఆశ్చర్యమే మరి. ఎందుకంటే, మల్లన్నసాగర్‌ను వ్యతిరేకించిన వారిలో.. రఘునందన్ టాప్‌లో ఉంటారు. దుబ్బాక ఉప ఎన్నిక సమయంలో ఈ అంశాన్ని కూడా బాగా రఘునందన్ రావు వాడుకున్నారు. అలాంటి రఘునందన్ ఇవాళ్టి ప్రారంభోత్సవంలో కార్యక్రమం ఆరంభం మొదలు చివరి వరకూ అడుగడుగునా సీఎం వెంటే ఉన్నారు. మల్లన్నసాగర్ లో ఆవిష్కృతమైన జలదృశ్యం కన్నా .. వీళ్లిద్దరూ కలిసిఉన్న ఫ్రేమ్.. కెమెరాలకు కిక్కునిచ్చిందంటే అతిశయోక్తి కాదు.

**దేశం దారి తప్పుతోంది..**

దేశంలో ప్రశాంతమైన వాతావరణం ఉంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. మతకల్లోలాలు జరిగితే ఎవరైనా ఇక్కడ పరిశ్రమలు పెడతారా? అని ప్రశ్నించారు. ఇలాంటి పనులు దేశానికి మంచిది కాదని.. ఆ క్యాన్సర్‌ని విస్తరించరాదంటే.. ఎక్కడికక్కడ నరికి నలిపేయాలన్నారు సీఎం. జాతీయ రాజకీయాలు ప్రభావితం జరిగేలా మందుకెళ్తున్నానని, హైదరాబాద్ ఐటీ పెరుగతోందని పేర్కొన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టును ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, మన కలలు కన్న తెలంగాణ రాష్ట్రంలో పాటు సస్యశ్యామల తెలంగాణను చూస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్మించబడ్డ అతి భారీ జలాశయం మల్లన్న సాగర్‌ను ప్రారంభించుకోవడం హర్షించుకోదగ్గ ఘట్టమన్నారు. గోదావరి నీళ్లు తెచ్చి కొమురవెల్లి మల్లన్న పాదాలను కడుగబోతున్నామని, గోదావరి జలాలతో అభిషేకం చేయబోతున్నామన్నారు. అయితే సింగూరు ప్రాజెక్టును తలదన్నేలా ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని, సిద్దిపేటకే కాకుండా హైదరాబాద్ నగరానికి శాశ్వతంగా దాహార్తిని తీర్చే ప్రాజెక్టు మల్లన్నసాగరని సీఎం అన్నారు. ప్రాజెక్టు కోసం 58వేల మంది కార్మికులు పని చేశారని, ఈ మహాయజ్ఞంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు సీఎం కేసీఆర్. బహుళార్థ సాధక ప్రాజెక్టుగా మల్లన్న సాగర్ నిర్మాణం జరిగిందని, 9 జిల్లాల వరప్రదాయినిగా నిలిచిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అతిపెద్ద రిజర్వాయర్ మల్లన్నసాగర్ అని, నూతన తెలంగాణ నిర్మించుకున్న అతిపెద్ద ప్రాజెక్టు మల్లన్నసాగర్ అని కేసీఆర్ వెల్లడించారు. అయితే నిర్మాణం జరుగుతున్న సమయంలో ప్రాజెక్టు పనులను ఆపాలని కొందరు కోర్టుకు వెళ్లారని, ప్రాజెక్టును ఆపే కుట్రలో భాగంగా వందలాది కేసులు వేశారని గుర్తు చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనుకడుగు వేయకుండా ముందుకెళ్లామన్నారు.

# లింగాపూర్ లో సంత్ గాడ్గే బాబా 146 వ జయంతి



లింగాపూర్ : లింగాపూర్ మండలం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రమాబాయి మహిళ సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు గాడ్గే బాబా జయంతి సందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకుడు వాగ్మరే అభిషేక్ మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా అసలు పేరు దేవదాస్ దేబు జి జింగర్జి జోధాకర్. మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలు గల షేన్గావ్ అనే చిన్న గ్రామంలో ఒక రజక చాకలి కుటుంబంలో జింగ్రా. సక్కుబాయిలకు తేదీ 23 ఫిబ్రవరి 1876లో జన్మించారు. గాడిద బాబా సత్యన్వేషణ కోసం ఆనాడు గౌతమ్ బుద్ధుడు చేసిన త్యాగం వలె తాను కూడా తన భార్య. కూతుర్తే. అలోకను విడిచిపెట్టి సన్యాసిగా మారారు. రజాక కుటుంబంలో ఒక రైతు గాడ్గే బాబా బుద్ధుడు ఎలా అయితే ఒక బిక్ష పాత్ర .చీవరాలు చిరిగితే కట్టుకోవడానికి సుది. దారం తన దగ్గర పెట్టుకున్నారో గాడ్గే బాబా కూడా విధులు శుభ్రం చేయడానికి కేవలం ఒక చిపురు. ఒక్క బిక్ష ఆ పాత్రనే తన దగ్గర పెట్టుకున్నారు. మరాఠీ భాషలో మట్టి చిప్పనే గాడ్గే అని పిలుస్తారు. ముకుడును తన భిక్ష పాత్రగా ఉపయోగించి తర్వాత శుభ్రంగా కడిగిన తర్వాత మట్టి పాత్రను తన తలపైన టోపిగా ధరించేవారు. మరాఠి భాషలు విరిగిన మట్టి కుండను గాడిగే అని అంటారు. గాడ్గే బాబా మట్టి పాత్రను తలపై ధరించడం తో అలా అతని గాడిగే బాబా అని పేరు వచ్చింది. వాడికి బాబా సమాజంలో గల కులం పోవాలని. తన పాటల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేశారు. గొప్ప గాయకుడు గాడ్గే బాబా. ప్రకృతి ప్రేమికుడు కాలినడకన ప్రయాణిస్తూ ఊరురా తిరిగి విధులు వుడ్చి ఒక చోట జనాన్ని సమీకరించి చక్కని స్వరంతో పాటలు పాడి కులవ్యవస్థ ను పారద్రోలాలని ప్రజలకు బోధ చేసేవారు. సంత్ కబీర్ రవిదాస్ ల ప్రభావం సంత్ గాడ్గే బాబ పై ఉంది సంత్ రవిదాస్ పుట్టిన నడే సంత్ గాడ్గే బాబా పుట్టారు. సంత్ కబీర్. సంత్ రవిదాన్ లు బ్రాహ్మణీయ మనుస్మృతి పై పోరాటం చేసినట్లే సంత్ గాడ్గే బాబా కూడా బ్రాహ్మణీయ మనుస్మృతిని. వ్యతిరేకించారు. గాడ్గే కుల వ్యవస్థ నిర్మూలన కోరుకున్న మహనీయులు సంత్ కబీర్. సంత్ రవిదాస్. సంత్ గాడ్గే బాబాలు. అంబేద్కర్ కన్న 15 సంవత్సరాలు వయసులో పెద్దవారు గాడ్గే బాబా మహారాజ్. గాడ్గే బాబా ఎందరో రాజకీయ నాయకులను చూశారు కానీ అంబేద్కర్ వంటి మహోన్నతమైన నాయకుణి ఆయనచూడలేదు. అందుకే సంత్ గాడ్గే బాబా అంబేద్కర్ ను ఎంతో ఎక్కువగా అభిమానించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కూడా గాడ్గే బాబా మహారాజ్ గురించి చెబుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే తరువాత గొప్ప సంస్కర్త సంత్ గాడ్గే బాబా తరచుగా చెబుతుండేవారు. డాక్టర్ అంబేద్కర్ గారు తరుచుగా సంత్ గాడ్గే బాబాను కలుస్తూ ఉండేవారు. సంఘ సంస్కరణలకు సంబంధించిన విషయం పై చర్చిస్తూ ఉండేవారు. అంబేద్కర్ అంతటి డిగ్రీలు ఉన్న మేధావిని ఒక మాములు సన్యాసితో చర్చలు జరిపే వారంటే సంత్ గాడ్గే బాబా ఇంతటి గొప్ప వ్యక్తి అనేది మనం అర్థం చేసుకోవచ్చు. మరొక ముఖ్య విషయం అంబేద్కర్ అంతటి మేధావి లో గల మైత్రి పూర్వకమైన మనస్తత్వం కూడా మనం గమనించవచ్చు. ఒక రాజకీయ నాయకునిగా మేధావిగా ఉన్న అంబేద్కర్ సామాన్య సన్యాసితో సమాజం గురించి చర్చించేవారంటే మనం కూడా క్షేత్ర స్థాయిలో ప్రజలతో ఎలా మమేకం అవ్వాలో అన్నది మనకు మనం ప్రశ్నించుకోవాలి. 1949 జూలై 12న సంత్ గాడ్గే బాబా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను పండర్పూర్ లో కలుసుకున్నారు. పండర్పూర్ లో పాండురంగని గుడిలోకి వేయడానికి అంబేద్కర్ ప్రయత్నించగా బ్రాహ్మణులు పూజారులు ఆయనని అడ్డుకున్నారు. అంబేద్కర్ మహార్ కులానికి చెందిన వార వడంతో బ్రాహ్మణులు గుడిలోకి రనియలేదు. పండర్ పూర్ లో ఉన్న చోకామేళా సమాధి దగ్గర ఒక హద్దు గీశారు. ఒక మహార్ కులం వాళ్లు ఆ హద్దు దాటి రాకూడదని పూజారులు అడ్డుకున్నారు. చోకమేళ అనే మహార్లను ఆనాడు గుడిలోకి రానివ్వలేదు. నేడు అంబేద్కర్ను కూడా రానివ్వలేదు. సంత్ గాడ్గే బాబా తన భార్య .పిల్లలను ఈ సమాజం కోసం వదులుకున్నారు. కుటుంబాన్ని ఒప్పించి సమాజ సేవకు ఒక బౌద్ధ భిక్షువు వలె బిక్షాటన చేస్తూ జీవించారు. దేవుడు లేదంటూ 80 సంవత్సరాలు వయసు వరకు సంత్ గాడ్గే బాబా మాహారాజ్ జీవించారు. నా ప్రాణ మిత్రుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరణంతో భారతదేశంలో పీడితుల కోసం పని చేసే మహనీయుడు లేకపోవడంతో బెంగతో సంత్ గాడ్గే బాబా మహారాజ్ తీవ్ర మనోవేదనకు లోనయ్యారు 14 రోజులకి బెంగ పెట్టుకొని అంబేద్కర్ పై పాట పాడుతూ తేదీ 20 1956లో మరణించాడు. ఈ కార్యక్రమంలో రమాబాయి మహిళా సంఘం అధ్యక్షురాలు. కాంబ్లీ మహానందబాయి. ఉపాధ్యక్షులు దవనే కేవలబాయి. ప్రధాన కార్యదర్శి దవనే ప్రేమిలాతా యి. మగ్రే దుర్పతబాయి. మనే కస్తూరి బాయి. వాగ్మరే కౌష బాయి. దవనే భారతిబాయి. గైక్వాడ్ కమలాబాయి. మానే పులుబాయి. దవనే సుమన్ బాయి. పర్దే సుమిత్ర బాయి. దవనే దిపామలా.

**వాగ్మరే సవిత.**
**మగ్రే సువర్ణ.**

## ఎర్రన్నాయుడు 65వ జయంతి వేడుకలు



సత్తెనపల్లి ప్రజాపాలన : ఎర్రన్నాయుడు గారి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై వారికి నివాళులర్పించిన కోడెల శివరాం శ్రీకాకుళం ముద్దు బిడ్డ,తెలుగువారి ఆత్మగౌరవాన్ని గల్లీ నుంచి ఢిల్లీస్థాయికి తీసుకువెళ్లిన నాయకులు ఎర్రన్నాయుడు గారు. లోక్ సభలో రాష్ట్ర ప్రయోజనాల కోసం గళమెత్తటంతో పాటు డిల్లీలో టీడీపీ నాయకుడిగా,తెలుగువారి ప్రతినిధిగా నిలిచారు. ఈరోజు ఆ మహనీయుడి జయంతిని స్మరంచుకుందాం.ఎర్రన్నాయుడు గారి జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటు సత్తెనపల్లి ఎన్టీఆర్ భవన్లో చిత్రపటానికి పూలమాలలు వేసి ఆత్మీయ నివాళులర్పించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత డాక్టర్ కోడెల శివరాం గారు. ఈ సందర్భంగా కోడెల శివరాం గారు మాట్లాడుతూ ఆనాడు గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో ఎర్రన్నాయుడు గారు డాక్టర్ కోడెల శివప్రసాద్ గారితో పాటు కలిసి పల్నాడు ప్రాంతంలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని వారు అన్నారు.డాక్టర్ కోడెల శివప్రసాద్ గారి తో ఎర్రన్నాయుడు గారికి ఆత్మీయ సన్నిహితం వుందని పార్టీకీ సంబందించిన ఎటువంటి కార్యక్రమాలు అయిన కలసి చేస్తు కార్యకర్తలకు అండగ నిలుస్తూ ముందుకు సాగే వారు అని శివరామ్ గారు తెలియజేశారు.ఎర్రన్నాయుడు గారి జయంతినీ పురస్కరించుకొని సత్తెనపల్లి యన్ టి ఆర్ భవన్ లో కోడెల శివరామ్ గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోడెల శివరామ్ గారితో పాటు సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు,తెలుగుయువత నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొని ఏర్రనాయుడు గారికి నివాళు లు అర్పించారు.

## పుష్కరఘాట్ శ్రీ వీరభద్రస్వామి స్వామి వారి సంబరాల్లో పాల్గొన్న రాజమండ్రి ఎంపీ భరత్




రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: రాజమండ్రి పుష్కరఘాట్ లో శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయం ప్రతిష్ట జరిగి 65 సంవత్సరాలు పూర్తి అయ్యిన సందర్భముగా ఆలయాన్ని సందర్శించిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్. ప్రతీ సంవత్సరం ఈ సంబరాలకు రావడం తనకు ఆనవాయితీ అని, రాష్ట్ర ప్రజలు, రాజమండ్రి వాసులు అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ వీరభద్రస్వామి వారిని కోరుకున్నాను అని ఎంపీ భరత్ అన్నారు. కరోనా మహమ్మారి త్వరగా అంతం అవ్వాలని స్వామి వారిని కోరుకున్న ఎంపీ భరత్. ఈ కార్యక్రమంలో ఖాదీ బోర్డు వైస్ చైర్మన్ పిల్లి నిర్మల, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, హితకారిని ట్రస్ట్ బోర్డు మెంబెర్ ఉల్లూరి రాజు, చవాకుల సుబ్రహ్మణ్యం, దుంగా సురేష్, దుంగా మంగ, అనంతలక్ష్మి, గేడి అన్నపూర్ణ రాజు,బిల్డర్చిన్నా,మార్గానిబుజ్జి, పాల్గొన్నారు.

## సమాచార హక్కు న్యాయ సమన్వయ సంఘం మండల కమిటీ లు ఏర్పాటు

రామచంద్రపురం: ప్రజాపాలన ప్రతినిధి:ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన సమాచార హక్కు న్యాయ సమన్వయ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘ రాష్ట్ర కోఆర్డినేటర్ ఛీడిపి స్టాలిన్ మండలం నూతన కమిటీ వేయడం జరిగినది ఆ కమిటీలో ఆలమూరు మండల అధ్యక్షులు గా బొక్క సతీష్, మండల కో ఆర్డినేటర్ గా సత్యనారాయణ , మండల యువసేన అధ్యక్షులుగా నాగబాబు టీవీ రాజు లను నియమించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ , ప్రజలకు ఉపయోగపడే సంఘం నుండి మాకు ఈ అవకాశం రావడం కృతజ్ఞతలు వ్యక్తం చేశారు మండలంలో ఉన్న సమస్యలపై ప్రశ్నించే హక్కు కల్పించిన సంఘం వ్యవస్థాపక రాష్ట్ర జిల్లా డివిజన్ నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సిహెచ్ రాంబాబు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వై రాజేశ్వరరావు జిల్లా సెక్రెటరీ రత్న కిషోర్ ప్రత్తిపాడు మండలం ఇంచార్జ్ విగ్నేశ్వరరావు రామచంద్రాపురం డివిజన్ ఇంచార్జి మందపల్లి రవి మండపేట మండలం అధ్యక్షులు పైడిమల్ల జాషువా రాజు లుపాల్గొన్నారు.



## యేసుక్రీస్తు దివ్య శాంతి నిలయం ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం



చిలకలూరిపేట :(ప్రజా పాలన)యేసుక్రీస్తు దివ్య శాంతి నిలయం ఆధ్వర్యంలో పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఉన్న సాయి ప్రశాంతి వృద్ధుల ఆశ్రమంలో బుధవారం వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బ్రదర్ నందమూరి క్రిష్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి నిలయం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు,క్రిస్మస్ పర్వదినాన వృద్ధులకు దుస్తుల పంపిణి, అనాధలను చేరదీయటంలో శాంతి నిలయంలో ఎప్పుడు ముందుంటుందన్నారు. 2022 సంవత్సరంలో ప్రతి నెల ఒక సేవా కార్యక్రమం చేయాలనే ధృక్పదంతో మొదలు పెట్టిన కార్యక్రమంలో ద్వితీయమైనదని చెప్పారు.శాంతి నిలయం సంఘస్తులు నరేష్ కుటుంబ సహకారంతో వృద్ధులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సత్యన్నారాయణ, శివన్నారాయణ, పరంధామయ్య, పాండురంగారావు, శివరామయ్య, అసిస్టెంట్ ఫాస్టర్లు కోటీ వీరయ్య,సంఘ విశ్వాసులు సురేష్,వృద్దాశ్రమం నిర్వాహకులు షేక్ అమీనా తదితరులు పాల్గొన్నారు.

## ధవళేశ్వరం గ్రామంలో కాటన్ పేట, క్వారీ కెనాల్ ప్రాంతాల్లో పర్యటన చేసిన రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్



రాజమహేంద్రవరం రూరల్: ప్రజా పాలన ప్రతినిధి:రాజమండ్రి రూరల్ నియోజకవర్గం రూరల్ మండలం ధవళేశ్వరం గ్రామంలో కాటన్ పేట, క్వారీ కెనాల్ ప్రాంతాల్లో పర్యటన చేసిన రాజమహేంద్రవరం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్. ఈ పర్యటనలో కాటన్ పేట నందు గల ఉర కాలువను ధవళేశ్వరం పంచాయతీ కార్యదర్శి మరియు ర్.డబ్ల్యూ.ఎస్ జె.ఈ లతో కలిసి ఉర కాలువను పూర్తి స్థాయిలో పరిశీలించారు.ముందస్తుగా పనులు ఏ విధంగా ప్రారంభించాలని, ఒక ప్రణాళికను రచించినట్లు మరియు ఈ ఊరు కాలవ సిల్ట్ పనులను రెండు విడతలుగా చేపడుతున్నట్లు ర్ డబ్ల్యూ. ఎస్ అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శి తెలియజేసారు. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ మురుగు కాలువల్లో నీరు ప్రవహించడంలేదని దానికి గల కారణం కాలువలో పేరుకుపోయున్న చెత్త మరియు ప్లాస్టిక్ వస్తువులని తెలిపి,మురుగు ప్రవేశించే కాలువలు శుభ్రంగా ఉండటానికి ప్రజలు సహకరించాలని చెత్త మరియు ప్లాస్టిక్ వస్తువులు వేయవద్దని కోరారు. ప్రజలందరూ ఈ ఉర కాలువ ప్రక్షాళన కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దండుగుల మరీడయ్యా, హితకరిణి సమాజ్ డైరెక్టర్ సరితా రాణి, ధవళేశ్వరం వైస్సార్సీపీ నాయకులు పెన్నాడ లక్ష్మి, శ్రీరంగం బాలరాజు, సాధనాల శివ, తలారి ప్రసాద్, డా"తోరటి ప్రభాకర్, ఎల్. వి ప్రసాద్, హమీద్ బాషా, షట్టర్ బాషా, బర్రి కామేశ్వర్, రేగుల రఘు,పుట్టా పరేష్, మెండ రాజేష్, రేగుళ్ల రాజు,పెన్నాడ జయ,చిరంజీవి,పౌరోజు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం తగదు



నరసాపురం, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం తగదని మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ జయరాజు అన్నారు. బుధవారం ఆమె శానిటరీ సిబ్బంది, శానిటరీ సెక్రటరీలతో పట్టణంలోని 4 వ వార్డులో శానిటేషన్ పనులను పరిశీలించారు. పారిశుద్ధ్య పనులపై వార్డు ప్రజలను ఆరా తీశారు. ఈసందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ నరసాపురంను క్లీన్ పట్టణంగా రూపొందించే విధంగా ప్రతి పౌరుడు సహకరించాలని అన్నారు. శానిటేషన్ సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని అందులో భాగంగా ప్రతి ఇంటి నందు తప్పనిసరిగా 3 డస్ట్ బిన్ల విధానాన్ని పాటించి తడి చెత్త, పొడి చెత్త మరియు ప్రమాదకర చెత్తను వేరువేరుగా సేకరించు అంశంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ప్రజలందరికీ ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ మల్లాడి కృష్ణవేణి, మలాడి బుజ్జి, కావలి నాని, కేసరి గంగరాజు, మున్సిపల్ సిబంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలి




సత్తెనపల్లి: ప్రజాపాలన : వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని శాసనసభ్యులు అంబటిరాంబాబు పేర్కొన్నారు. బుధవారం 4, 28 వ వార్డ్ లలో కౌన్సిలర్లు బచ్చు మనోహర్, ఘని ల ఆధ్వర్యంలో చెత్తబుట్టలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ.. చెత్త , ఇతర వ్యర్థాల నుండి అనేక వ్యాధులు సంక్రమిస్తున్నాయన్నారు. వీటిని సక్రమంగా నిర్వహణ చేస్తే ఆదాయం సమకూరుతుందన్నారు. చెత్త నుండి సంపద తయారు చేసేందుకు వ్యర్థాలను వేరు చేయటం నిరంతర ప్రక్రియ అన్నారు. వ్యర్థాల నిర్వహణపై గృహిణులకు స్పష్టమైన అవగాహన కలిగిన తర్వాత పంపిణీ చేయాలన్నదే మా ఉద్దేశ్యమన్నారు. గృహావసరాల తర్వాత వచ్చే వ్యర్థాలను పునర్వినియోగం ద్వారా సంపద, గ్యాస్, విద్యుత్ ..తయారు జరుగుతుందన్నారు. పొడి చెత్త నుంచి కూడా ఆదాయం సమకూరుతుందని ప్రజలు సహకరించాలని సూచించారు.కమిషనర్ కొలిమి షమ్మీ మాట్లాడుతూ పారిశుద్ధ్యం, స్వచ్ఛత, వ్యర్థాల పునర్వినియోగం పై శాసన సభ్యులు వారి స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఏకైక నియోజకవర్గం మనదేనన్నారు. ప్రజలు భాగస్వామ్యం అయితేనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. . దాతల సహకారంతో శాసన సభ్యులు వారి ఆలోచనల మేరకు వీటిని అందిస్తున్నామని వివరించారు. అనంతరం స్థానిక మహిళలకు రెండు రకాల డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్,కౌన్సిలర్లు, నాయకులు సచివాలయం సిబ్బంది, వాలంటియర్లు, అన్ని వార్డుల ఇంచార్జీలు పాల్గొన్నారు.

## కొనసాగిన పోస్టుకార్డుల ఉద్యమం



నరసాపురం, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : నర్సాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి 50 వేల పోస్టుకార్డుల ఉద్యమంలో భాగంగా బుధవారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద పార్టీ పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో పోస్టుకార్డుల ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొత్తూరి రామరాజు పాల్గొని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించకపోతే సమైక్య ఆంధ్ర ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని ఏ విధంగా కోల్పోయిందో అదేవిధంగా నర్సాపురం నియోజకవర్గంలో వైసిపి తన ఉనికిని కోల్పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవీంద్రనాథ్, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, పెంద్ర శ్రీను, మల్లాడి మూర్తి, భూపతి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్త నారాయణరెడ్డికి పలువురి పరామర్శ



ఉండి, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : పారిశ్రామిక వేత్త ఏఆర్ ఫిష్ ఫీడ్ కంపెనీ అధినేత, ప్రజాసేవకులు, సామాజికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి మాతృమూర్తి ద్వారంపూడి లక్ష్మీదేవి మృతి పట్ల బుధవారం పలువురు ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు, అధికారులు, ఆయనకు సంతాపం తెలియజేశారు. ముందుగా లక్ష్మీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం కోసం నారాయణరెడ్డి లాంటి కుమారుని కన్న మాతృమూర్తి లక్ష్మీదేవి స్వర్గస్తులు కావడం చాలా బాధాకరమని అన్నారు. కులమతాలకు అతీతంగా కష్టాల్లో ఉన్నవారికి తన వంతు సహాయం చేయడం నారాయణరెడ్డి నైజమని వారన్నారు. సహాయం కోరుతూ తన వద్దకు ప్రతి ఒక్కరికి తనవంతు సహాయం చేస్తూ నేటి ధర్మరాజుగా ద్వారంపూడి నారాయణరెడ్డి పేరు పొందారని వారు అన్నారు. ఇటువంటి కుమారుని కన్న ఆతల్లి ధన్యురాలని వారన్నారు. ఆయనను పరామర్శించిన వారిలో ఎన్టీవీ రిపోర్టర్ ఆకుల వెంకట్, ఏఎన్ఐ రిపోర్టర్ ఈతకోట యాకోబు రాజు, విశాలాంధ్ర విలేఖరి బురిడి సురేష్ బాబు, టీవీ5 రిపోర్టర్ కొక్కిరిగడ్డ ఇజ్రాయిల్ బాబు తదితరులు ఉన్నారు.

## సిమెంటు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజి నిర్మాణం చేపట్టాలి




కొత్తపేట,( ప్రజాపాలన ప్రతినిధి ) : కొత్తపేట మండలం, కొత్తపేట మెయిన్ రోడ్డు వెంబడి చేపట్టనున్న సిమ్మెంటు రోడ్డుకు ఆనుకొని, ఇరువైపులా డ్రయినేజీనిర్మించాలని అమలాపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి విజ్ఞప్తి చేశారు..కొత్తపేట- రావులపాలెం రహదారి నిర్మా ణంలో భాగంగా కొత్తపేట కాపు కళ్యాణమండపం వద్ద నుండి- మారుతి సెంటర్ టర్నింగు వరకు సిమ్మెంటు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ..కొత్తపేట మెయిన్ లో సిమ్మెంటు రోడ్డు నిర్మాణం తో పాటు, రోడ్డుకు ఇరువైపు లా డ్రయినేజి నిర్మాణం జరిపితే ప్రజలకు ఉపయోగ కరంగా ఉంటుందని, కొత్తపేట మెయి న్ రోడ్డులో డ్రయినేజి వ్యవస్థ లేక పోవడం సమస్యగా ఉందని, వ్యాపార వర్గాలతో సంప్రదించి, సిమ్మెం టు రోడ్డుతో పాటు డ్రయినేజి నిర్మాణం చేపట్టాలని . తక్కువ వ్యయంతో సమస్య పరిష్కారం లభిస్తుందని ..ప్రభుత్వం, అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నామని ముత్యాల బాబ్జిఅన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




ఉండి, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అనేకమైన రోగాలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం అందిస్తూ ఆరోగ్యశ్రీ పథకంలో లేని విద్యార్థులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలకు వైద్యం అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దేశంలోనే ముఖ్యమంత్రులకు ఆదర్శమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జి గోకరాజు రామరాజు కొనియాడారు. ఉండి మండలం యండగండి , పెదపుల్లేరు గ్రామాలలో బుధవారం బాధితులకు గ్రామ సర్పంచ్ గోగుల మండ చిన్నకృష్ణమూర్తి, కరణం పార్వతీ అప్పారావు, పార్టీ నాయకులఆధ్వర్యంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోకరాజు రామరాజు మాట్లాడుతూ యండగండి గ్రామానికి చెందిన మాటూరి వెంకట రత్నకుమార్ కు 22 వేల రూపాయల చెక్కును, పెదపుల్లేరు గ్రామానికి చెందిన గేదెల శేషుకు 28 వేల రూపాయల చెక్కును అందజేశారు. ప్రజా సంక్షేమం కోసం దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలోనే ప్రవేశపెట్టి ప్రజలను అన్ని రంగాల్లోనూ ముందుకు నడిపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జానపద సృజనాత్మక స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్, వైసిపి ఉండి మండల కన్వీనర్ గుల్లిపల్లి అచ్చారావు, ఎంపీపీ శ్రీహరి నారాయణరాజు, పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి, శ్రీనివాస్ దొరబాబు, కలిదిండి సుబ్బతాత రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 24, ఫిబ్రవరి 2022

## భగీరథ అద్భుతం మల్లన్నసాగర్

సమాజం సంపద చుట్టూ తిరుగుతుంటే.. సంపద నీటి చుట్టూ తిరుగుతుందనేది ఆర్థికవేత్తల మాట. నీరు పుష్కలంగా ఉన్న చోటే సంపద వృద్ధి చెంది సకల రంగాల పురోగతికి బాటలు వేస్తుంది. పారే నదులకు ప్రాజెక్టుల నిర్మాణంతో కళ్లెం వేసి పొలాలకు మళ్లిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. కానీ ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యం, వివక్ష మూలంగా పూర్వీకుల నుంచి వారసత్వంగా లభించిన చెరువులు, కుంటలు నిర్వహణ లేక దెబ్బతిన్నాయి. నెర్రెలు వారిన కట్టలు, శిథిలమైన అలుగులు, తూములతో పూడిక తీసే నాథుడు లేక చెరువులు బట్టలు ఉతకడానికే కాదు, కనీసం బతుకమ్మలు కూడా వేయలేని దుస్థితికి చేరుకున్నాయి. ఫలితంగా వ్యవసాయ రంగం దారుణంగా దెబ్బతిని రైతాంగం ఆర్థికంగా దివాళా తీసి ఆత్మహత్యల బాట పట్టింది.వనరుల పరంగా చూస్తే దక్కను పీఠభూమిలో అంతర్భాగమైన మెతుకు సీమ వెనుకబడిన ప్రాంతమేమీ కాదు. జహీరాబాద్, నారాయణఖేడ్, అందోల్, సంగారెడ్డి, నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాల మీదుగా మంజీరా నది 120 కిలోమీటర్లు ప్రవహించి నిజాంసాగర్‌కు చేరుతుంది. వీటితో పాటు గంగకత్వ, నారింజా, హల్దీ, కూడవెల్లి, అక్కెనపల్లి, పెద్దవాగు, నందివాగు, దబ్బవాగు, నక్కవాగు, పాములవాగులు మెతుకు సీమ అంతటా జలకళను నింపేవే. వాగులు, వంకలకు జీవం పోసే వందలాది గొలుసుకట్టు చెరువులు, వేలాది కుంటలు అడుగడుగునా మెదక్ నేలన కనిపిస్తాయి. మెదక్ జిల్లాలోని జల వనరులన్నీ గోదావరి పరివాహక ప్రాంతం పరిధిలోకే వస్తాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు, ఘనపురం ఆనకట్టను ఇసుక మేటల నుంచి కాపాడే లక్ష్యంతో 1970వ దశకంలో 40 వేల ఎకరాలకు సాగునీటిని అందించడానికి మంజీరా నదిపై సింగూరు ప్రాజెక్టు నిర్మితమైంది. కానీ ఉమ్మడి పాలకుల నిర్లక్ష్య వైఖరితో కాలక్రమంలో హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చే రిజర్వాయర్‌గా మాత్రమే సింగూరు మిగిలిపోవడంతో ప్రాజెక్టు లక్ష్యం పూర్తిగా దెబ్బతింది. ఉమ్మడి రాష్ట్ర పాలకులకు దూరదృష్టి, సరైన సాగునీటి విధానాలు లేకపోవడం, జల వనరులపై నిర్లక్ష్యం, వివక్ష తదితరాల మూలంగా 'మెతుకు' సీమ ఆకలిచావులు, ఆత్మహత్యలకు చిరునామాగా మారింది. మంజీరా నదికి చేరువగా ఉన్న నారాయణఖేడ్, జహీరాబాద్, అందోల్ ప్రాంతాల నుంచి బతుకుదెరువు కోసం బొంబాయి, భివండి, షోలాపూర్‌లకు వలసలు కొనసాగాయి. గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, రామాయంపేట, నర్సాపూర్ ప్రాంతాల్లో రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యంగా మారాయి.కొత్త ఆలోచనలు, దృక్పథాలు ఆకాశం నుంచి ఊడిపడవు. ప్రజలతో నిత్యం మమేకమయ్యే దీర్ఘ దృష్టి కలిగిన కె.చంద్రశేఖర్‌రావు వంటి జన నేతల హృదయం నుంచే పుట్టుకొస్తాయి. మానవ తప్పిదాల వల్లే నీటి సంక్షోభం పుట్టుకొస్తుందని బలంగా గుర్తించిన పర్యావరణవేత్త సీఎం కేసీఆర్. ఈ సంక్షోభాన్ని బహుముఖ కార్యాచరణతోనే ఎదుర్కొనగలమని భావించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే ఆయన నడుం బిగించారు. పక్కా కార్యాచరణ రూపొందించి అమలు దిశగా ఏడేండ్లకు పైగా వేస్తున్న అడుగులు ఇప్పుడు ఎటు చూసినా పచ్చదనం రూపంలో దర్శనమిస్తున్నాయి. మిషన్ కాకతీయతో చెరువులు, కుంటలు పునరుద్ధరణ, హరితహారంతో పచ్చదనం పెంపు, అర్బన్ ఎకోపార్కులు, పల్లె ప్రకృతి వనాలు పేరిట మానవ తప్పిదాలను సరిదిద్దే ప్రయత్నాలు పకడ్బందీగా సాగుతున్నాయి. తెలంగాణ దశాబ్దాల దాస్య శృంఖలాలను తెంపిన ఉద్యమనేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా పాలనా దక్షతతో చేసిన ప్రణాళికలు ఒకటొకటిగా ఆచరణ రూపం దాల్చుతున్నాయి. లక్షా 20వేల చదరపు మైళ్ల విస్తీర్ణంలో ఉన్న గోదావరి పరివాహక ప్రాంతం సుమారు 80శాతానికి పైగా తెలంగాణలోనే ఉంది. మెదక్ జిల్లా జల వనరులన్నీ ఈ పరివాహక ప్రాంతానికి చెందినవే. గోదావరి నది మీద చేపట్టిన బహుళ దశల కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ఇప్పటికే మెతుకు సీమను ముద్దాడింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో చేపట్టిన రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ జలకళతో ఉట్టిపడుతున్నాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్టుల నుంచి విడుదలైన నీటితో సిద్దిపేట వాగు, కూడవెల్లి వాగు, హల్దీ వాగులు నిండు వేసవిలోనూ జల సవ్వడి వినిపించగా, చెరువులు, కుంటలు నిండు గర్భిణిని తలపిస్తున్నాయి. తడారిపోయిన ఎడారుల లాంటి బీడు భూములను సస్యశ్యామలం చేసే దిశగా గోదావరి పరుగులు పెడుతోంది. ఇన్నాళ్లూ పాతాళ గంగపై ఆధారపడి కన్నీటి సేద్యం చేసిన రైతాంగం ఇకపై ప్రవహించే నీళ్లతో బంగారు సిరులు పండించే రోజులొచ్చాయి. 'వృధాగా పోతుంటే మంజీరా.. రైతన్నల కండ్ల నిండ కన్నీరా..' అని పాడుకునే రైతుల వేదన తీర్చేలా సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టును గోదావరి జలాలతో నింపి.. అక్కడ నుంచి నీటిని ఎగువ ప్రాంతానికి లిఫ్ట్ చేసే సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలకు సోమవారం నాడు తెలంగాణ అభివృద్ధి ప్రదాత, అపర భగీరథుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శంకుస్థాపన చేశారు. సంగారెడ్డి, నారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 3.90లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకాల పనులు ఏడాదిన్నరలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడో 70 మీటర్ల దిగువన ప్రవహిస్తున్న గోదావరిని జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి వద్ద 665 మీటర్ల పైకి ఎత్తిపోయడం అపర భగీరథుడు కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమని రుజువైంది.సంగమేశ్వర, బసవేశ్వర రెండు ప్రాజెక్టులు కాదు.. రెండు దేవాలయాలు వాటిని నిర్మిస్తున్న అపర భగీరథుడు కేసీఆర్. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణంతో గతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న సంగారెడ్డి జిల్లా నేడు అభివృద్ధికి చిరునామాగా మారనున్నది. నారాయణఖేడ్, జహీరాబాద్ ఇకపై మారుమూల ప్రాంతాలు కావు, కేసీఆర్ పాలనలో అభివృద్ధికి చిహ్నాలుగా మారుతాయి. సంగారెడ్డి జిల్లాలో కొంత ప్రాంతం పరిశ్రమలకు నిలయం, సంగమేశ్వర– బసవేశ్వర ప్రాజెక్ట్‌తో ఇకపై పాడి పంటలకు నిలయంగా మారుతుంది.కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా తెలంగాణ నడినెత్తిన నిండుకుండను తలపించేలా 50 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన 'మల్లన్నసాగర్' రిజర్వాయర్ నేడు సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఎడారిలో ఒయాసిస్సును తలపిస్తున్న మల్లన్నసాగర్ ప్రారంభంతో తెలంగాణలో మరో అద్భుత జలదృశ్యం ఆవిష్కృతమవుతోంది. 18లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ భారీ రిజర్వాయర్ కేసీఆర్ మదిలో పురుడు పోసుకున్న అద్భుత ఇంజనీరింగ్‌కు ప్రతిరూపం. ఈ రిజర్వాయర్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు కొన్ని ప్రతీప శక్తులు చేసిన ప్రయత్నాలను తుత్తునియలు చేసి ఈ ప్రాంత కరువును శాశ్వతంగా రూపుమాపుతున్న జల విప్లవకారులు ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీశ్‌రావుకు ఈ నేల శిరసు వంచి నమస్కరిస్తోంది. ఈ జలయజ్ఞంలో భాగస్వాములైన ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజాప్రతినిధులు, ఇంజనీరింగ్ నిపుణులు, అధికారులు, కార్మికులకు అభినందనలు. తెలంగాణకు అభివృద్ధి బాటలు వేసే భారీ రిజర్వాయర్ల నిర్మాణానికి తమ భూములు అప్పగించిన రైతాంగానికి శతకోటి దండాలు.

# యూపీ తీర్పు తెచ్చే మార్పులు ఎన్నో!



ఉగ్రవాదులు బాంబులు పేల్చేందుకు సైకిల్‌నే ఎందుకు ఉపయోగిస్తారు? ఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వేసిన ప్రశ్న అది. సమాజ్‌వాది పార్టీ ఎన్నికల గుర్తు అయిన సైకిల్‌ను దృష్టిలో ఉంచుకుని మోదీ ఈ ప్రశ్న వేయడం, ఉగ్రవాదులకూ ఆ పార్టీకి సంబంధాలున్నాయని ఆరోపించడం యూపీలో ఎన్నికల ప్రచారం ఏ స్థాయికి వెళ్లిందో స్పష్టం చేస్తోంది. మోదీ వ్యాఖ్యలు సైకిల్ నడిపే సామాన్యుడిని అవమానించడమేనని సమాజ్‌వాది పార్టీ విమర్శించింది. ఆయన నిరాశా నిస్పృహలకు ఆ వ్యాఖ్యలు సంకేతమని కూడా విశ్లేషణలు వచ్చాయి.ఇప్పటివరకూ ఉత్తరప్రదేశ్‌లో జరిగిన మూడు దశల ఎన్నికల్లో గాలి ఎటు వైపు వీస్తుందనే విషయంలో రకరకాల విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ మూడు దశల్లోనూ సమాజ్ వాది పార్టీకి అత్యధిక సీట్లు వస్తాయని, ఇప్పటికే 80%--%90 సీట్ల వరకు ఆ పార్టీ గెలుచుకునే అవకాశాలున్నాయని స్థానిక పాత్రికేయవర్గాలు అంటున్నాయి. అయితే బుధవారం ప్రారంభమయ్యే నాలుగో దశ నుంచీ బిజెపి పుంజుకుంటుందని మిగతా దశల్లో బిజెపికే ఆధిక్యత ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ 2017 అసెంబ్లీ ఎన్నికల్లోనూ, 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ కనబరిచిన ప్రభంజనాన్ని బిజెపి ఈ ఎన్నికల్లో ప్రదర్శించలేకపోవచ్చునని బిజెపి వర్గాలు సైతం అంగీకరిస్తున్నాయి. బిజెపి గెలిచినా కొద్దిపాటి మెజారిటీతో మాత్రమే అధికారంలోకి వస్తుందని భావిస్తున్నారు. బిజెపి సంఖ్యాబలం 180 దాటితే ఆ పార్టీనే ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానిస్తారని విశ్లేషించేవారు కూడా లేకపోలేదు. ఈ ఎన్నికల్లో కింగ్‌మేకర్ పాత్ర పోషించేందుకే మాయావతి తన పార్టీని రంగంలోకి దించారని ఒక సీనియర్ పాత్రికేయుడు వ్యాఖ్యానించారు. చివరకు ఫలితాలు ఏ విధంగా ఉన్నా, బిజెపి –ఎస్‌పి మధ్య ముఖాముఖి పోటీ చాలా రసవత్తరంగా మారింది. కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో యోగీ ప్రభుత్వం పట్ల ప్రజా వ్యతిరేకత ఉంటే, రైతాంగం తీవ్ర అసంతృప్తి ప్రదర్శిస్తే, లఖీంపూర్ ఖేరీ వంటి ఘటనలు ప్రభావం చూపిస్తే, వెనుకబడిన వర్గాలు, దళితులతో పాటు జాట్‌లు సంఘటితమైతే ఈ ఎన్నికల్లో సమాజ్‌వాది పార్టీ ప్రభంజనం వీచి తీరుతుంది. అఖిలేశ్ యాదవ్ సభలకు పెద్ద ఎత్తున జనం హాజరవుతున్నప్పటికీ ఎస్‌పి అఖండమైన మెజారిటీతో గెలుస్తుందని ఎవరూ ఇంతవరకూ చెప్పే సాహసం చేయలేదు. అదేసమయంలో బిజెపి గతంలోలాగా బ్రహ్మాండమైన మెజారిటీ సాధిస్తుందని చెప్పే సాహసం కూడా ఎవరూ చేయలేక పోతున్నారు. ప్రజలు మౌనంగా తమ మనసులో మాటను దాచుకున్నప్పుడు ప్రధానంగా ఇలాంటి పరిస్థితి కనపడు తుంది. దీనివల్ల రాజకీయ విశ్లేషకులకే కాక, రాజకీయ పార్టీల అధినేతలకు కూడా దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు ప్రత్యర్థిపై రాజకీయాస్త్రాలు సంధించేటప్పుడు హుందాతనం కాని, హోదా కానీ, నిజమైన సమస్యలు కానీ గుర్తు రావు. మోదీ ఉగ్రవాదం, హిందుత్వ గురించి మాట్లాడితే యోగీ ఆదిత్యనాథ్ ఖబరిస్తాన్ నుంచి ప్రతిపక్షాలు ఓట్లు అడుగుతున్నాయని విమర్శించారు. అగ్రనేతల దారిలో బిజెపి అభ్యర్థులు, వారి తరఫున ప్రచారం చేస్తున్న ఇతర నేతలు కూడా మతపరమైన భాషను ఉపయోగిస్తున్నారు. ఇది దేనికి సంకేతం? గత కొద్ది రోజులుగా ఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో యోగీ ఆదిత్యనాథ్ సమర్థపాలనను నరేంద్ర మోదీ, అమిత్ షాలు అదే పనిగా ప్రశంసిస్తున్నారు. యోగీ ఆదిత్యనాథ్ నాయకత్వంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తుందని అంటున్నారు. యోగీ ప్రజల హృదయాలను గెలుచుకున్నారని అమిత్ షా తాజాగా ఒక హిందీ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ఒకప్పుడు యోగీ ఆదిత్యనాథ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలని యోచించిన నేతలే ఇప్పుడు యోగీ నాయకత్వాన్ని బహుదా ప్రశంసించేందుకు ఎందుకు ముందుకు వస్తున్నారు? ఇది దేనికి సంకేతం? గతంలో కంటే తక్కువ మెజారిటీ వచ్చినా, లేక అధికారంలోకి రాలేకపోయినా అందుకు బాధ్యత యోగీపైనే మోపడానికి వారు రంగం సిద్ధం చేస్తున్నారా? తక్కువ మెజారిటీ వస్తే యోగీ బదులు మరొకరిని ముఖ్యమంత్రి చేయాలని యోచిస్తున్నారా? యోగీ సంతృప్తికరమైన మెజారిటీతో గెలిస్తే ఆయన కేంద్రంలో బిజెపికి ప్రత్యామ్నాయ నేత అవుతారని భావిస్తున్నారా?

యూపీ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయ సమీకరణాలనే కాదు, బిజెపిలో రాజకీయ సమీకరణాలను కూడా మారుస్తాయనడంలో సందేహం లేదు. పార్లమెంట్ సమావేశాలు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలపైన మాత్రమే కాదు, ప్రతిపక్షాల వ్యూహరచనపై కూడా ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదు. అంతేకాదు, భారత రాజకీయాలపై దక్షిణాది ప్రభావం చూపే అవకాశాలు కూడా పెరగక తప్పదు. రాజీవ్ గాంధీ మరణానంతరం పీవీ నరసింహారావు ప్రధానమంత్రి కావడానికి కేవలం సోనియా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం మాత్రమే కాదు, దక్షిణాది రాష్ట్రాలు, ఒడిషాకు చెందిన మెజారిటీ ఎంపిలు పీవీకి మద్దతు నీయడం, అందుకు తోడుగా బెంగాల్, కేరళ ముందుకు రావడం, చివరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ కూడా రాజీకి సిద్ధపడడం కారణమని అప్పటి రాజకీయాలు నిశితంగా అధ్యయనం చేసిన వారికి అర్థం అవుతుంది. అబ్దుల్ కలామ్, ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతులుగా ఎంపికైనప్పుడు కూడా ఉత్తర–%--%దక్షిణ సమీకరణాలు కీలకపాత్ర పోషించాయి. ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతల పరిస్థితిని చక్కదిద్దామని, నేరచరితుల ఆటకట్టించామని యోగీ ప్రభుత్వం ప్రధానంగా ప్రచారం చేసుకుంటోంది. నాల్గవ దశ పోలింగ్ జరుగుతున్న నియోజకవర్గాల్లో లఖీంపూర్ ఖేరీ, ఉన్నావ్ నియోజకవర్గాలు ఉన్నాయి. లఖీంపూర్ ఖేరీలో రైతులపై వాహనం నడిపించిన కేసులో ముద్దాయి అయిన కేంద్ర మంత్రి కుమారుడు ఏ పార్టీకి చెందిన వారు? ఎన్నికల సమయంలో ఆయనకు బెయిల్ ఇవ్వడాన్ని యోగీ ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకించలేదు? ఆయనకు కోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని లఖీంపూర్ ఖేరీలో హతుల కుటుంబాలు సుప్రీంకోర్టును ఎందుకు ఆశ్రయించాయి? ఉన్నావ్‌లో 20 ఏళ్ల యువతిపై అత్యాచారం జరిపిన కుల్దీప్, ఆమె తండ్రిపై పోలీసు కస్టడీలోనే హత్య చేసిన అతడి సోదరుడు ఏ పార్టీకి చెందిన వారు? విచిత్రమేమంటే నేరచరితులకు టిక్కెట్లు ఇవ్వడంలో ఏ పార్టీ వెనుకాడలేదని అసోసియేషన్ ఆఫ్ డెమాక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ ఇప్పటి వరకూ ప్రకటించిన అభ్యర్థుల రికార్డులను పరిశీలించి స్పష్టం చేసింది. ప్రతి దశలోనూ 20 నుంచి 25 శాతం వరకు నేరచరితులకు టిక్కెట్లు ఇస్తున్నారని తేల్చింది. ఉదాహరణకు నాల్గోదశలో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థుల్లో 40 శాతం మంది నేరచరితులే. నేరచరితులకు టిక్కెట్లు ఇవ్వకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా బిజెపితో సహా అన్ని పార్టీలు విస్మరించాయి. మా పార్టీలో ఎక్కువ మంది అభ్యర్థులు నేరచరితులే అని బిజెపి సీనియర్ నేత ఒకరు చెప్పారు. ఈ నేపథ్యంలో మన లోక్‌సభలో సగం మంది ఎంపీలు నేరచరితులేనని సింగపూర్ ప్రధానమంత్రి లీసిన్ లుంగ్ వ్యాఖ్యానించడంలో తప్పేముంది? సింగపూర్ ప్రతిపక్ష ఎంపీలపై వచ్చిన ఆరోపణలపై సభా హక్కుల కమిటీ ఇచ్చిన నివేదికపై ఆ దేశ పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ వివిధ దేశాల్లో పరిస్థితులకంటే సింగపూర్‌లో పరిస్థితులు ఎంత మెరుగో వివరించారు. తమ తొలినాటి నేతలు స్థాపించిన రాజకీయ వ్యవస్థలు ఇప్పుడు గుర్తుపట్టలేకుండా మారిపోయాయని, ఇజ్రాయిల్‌లో రెండేళ్లలో నాలుగు సార్వత్రిక ఎన్నికలు జరిగినా ప్రభుత్వం ఏర్పాటు చేయలేకపోతున్నారని, అక్కడ ఎందరో రాజకీయనేతలు, అధికారులు నేరాలకు పాల్పడి జైలుపాలయ్యారని పేర్కొన్నారు. అదే విధంగా నెహ్రూ కాలంలో భారతదేశం పాటించిన ప్రజాస్వామిక ఆదర్శాలకూ ఇప్పటికీ పొంతన లేదని అన్నారు. పైగా సగం మంది ఎంపీలపై క్రిమినల్ ఆరోపణలు పెండింగ్‌లో ఉన్నాయని, కొంతమంది అత్యాచారం, హత్యలవంటి నేరాలకు కూడా పాల్పడ్డారని ఆయన ఎత్తి చూపారు. బిజెపి నుంచి గెలిచిన ఎంపీల్లో 116 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, 2014తో పోలిస్తే లోక్‌సభలో నేరచరితుల సంఖ్య 26 శాతం పెరిగిందని ఏడీఆర్ కూడా గతంలోనే ప్రకటించింది. హేయమైన నేరాలకు పాల్పడిన వారి సంఖ్య 109 శాతం పెరిగిందని, హత్యానేరాలకు సంబంధించి 11 మంది, మహిళలపై అత్యాచారాలకు సంబంధించి 19 మంది, కిడ్నాపింగ్ లకు సంబంధించి ఆరుగురు, విద్వేష ప్రసంగాలకు సంబంధించి 29 మందిపై కేసులు ఉన్నాయని ఈ సంస్థ తెలిపింది. సహజంగా బిజెపి నుంచి ఎక్కువ మంది ఎంపీలు గెలిచినందువల్ల ఎక్కువ మంది నేరచరితులు ఆ పార్టీలో కూడా ఉంటారు. మరి సింగపూర్ ప్రధాని చేసిన వ్యాఖ్యలపై మన విదేశాంగ శాఖ నిరసన తెలపాల్సిన అవసరం ఏముంది? గతంలో రైతుల ఆందోళన గురించి కెనడా ప్రధానమంత్రి వ్యాఖ్యానించినప్పుడు కూడా ఇలాంటి నిరసనే వ్యక్తం చేశారు. మన నేతలు కూడా ఇతర దేశాలలో కంటే మన దేశంలో పరిస్థితులు ఎంతో మెరుగ్గా ఉన్నాయని చెప్పుకుంటూనే ఉంటారు. కొవిడ్ మరణాల గురించి ఇతర దేశాల పరిస్థితులతో పోల్చుకుంటూ మన నేతలు ప్రకటనలు చేశారు. ప్రతి అంశాన్నీ రాజకీయం చేయడం వల్ల దేశం దెబ్బతింటుంది అని సింగపూర్ ప్రధాని కూడా అన్నారు. ఎన్నికల్లో గెలుపుకోసం మతతత్వాన్ని, ఉగ్రవాదాన్నీ కూడా ఉపయోగించుకునే నేతల హ్రస్వదృష్టితో దేశం ఎప్పుడు, ఎలా బాగుపడుతుంది?

# మతచిహ్నాలకన్నా చదువే ముఖ్యం

హిజాబ్ ధారణ అంశం మీద కర్ణాటక హైకోర్టులో వాదనలు జరుగుతున్నాయి. ఆ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాదులు హిజాబ్ గురించి వాదిస్తూ, ఇతర మతాల వారి గుర్తులను ప్రశ్నిస్తున్నారు. ఇది శుభ పరిణామం. దేశం సెక్యులర్ అయినపుడు ప్రజలందరు తమ తమ మతాలను ఇంటికి మాత్రమే పరిమితం చెయ్యాల్సి ఉంటుంది. పిటిషనర్ తరపున హిందూ అమ్మాయిలు గాజులు వేసుకుని పాఠశాలకు రావటాన్ని ప్రశ్నించారు. అయితే క్రైస్తవ విద్యాసంస్థల్లో హిందూ అమ్మాయిలు గాజులు, బొట్లు, తలలో పూలు పెట్టుకుని స్కూల్‌కు రాకూడదు. పసుపు రాసుకోకూడదు. ఈ విద్యాసంస్థలు అమలుచేసే ఆ నిబంధనలకు లోబడే హిందూ ఆడపిల్లలు అక్కడ చదువుకుంటున్నారు. ఆ మత చిహ్నాలకన్నా చదువు ముఖ్యం అనుకోవడం వల్ల వారు ఆందోళన చెయ్యలేదు. గతంలో ముంబైలోని భారత్ విద్యా సొసైటీ వారు హిజాబ్ కూడదు అన్నప్పుడు ముస్లిం అమ్మాయిలు ముంబై హైకోర్టును ఆశ్రయించగా స్కూల్ విధానాన్ని ఆ కోర్టు సమర్థించింది. స్కూల్ యూనిఫాం నిబంధనలు సరైనవేనని 2003లో తీర్పునిచ్చింది. 2018లో కేరళ హైకోర్టు కూడా ఇటువంటి తీర్పునే ఇచ్చింది. స్కూల్‌లో నిర్వహించే స్టూడెంట్ పోలీస్ ప్రాజెక్ట్‌లో హిజాబ్ ధరించి రావడానికి వీలులేదని కేరళలో అధికారంలో ఉన్న వామపక్ష ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని కేరళ హైకోర్టు సమర్థించింది. కాబట్టి విద్యాసంస్థలలో యూనిఫాం తప్పనిసరి. యూనిఫాం అనేది సామాజిక, ఆర్థిక అసమానతలు, గుర్తింపులు లేకుండా పిల్లలంతా ఒక్కటేనన్న భావన కల్పించేందుకు రూపొందించినది. మేము అందరిలా కాదు, మా మతం మాకు ముఖ్యం అని



ఎవరు వాదించినా దానిని తిరస్కరించాల్సిందే. కర్ణాటక హైకోర్టు కూడా సెక్యులర్ భావనకు అనుకూలంగా తీర్పునిస్తుందని ఆశిద్దాం.

# రోడ్డు ప్రమాద బాధితులకు మానవతా దృక్పథంతో సహాయం చేయాలి: జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి



వికారాబాద్ బ్యూరో 23 ఫిబ్రవరి ప్రజాపాలన : ప్రయాణికులు మానవతా దృక్పథంతో రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసి పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్.పి ఎన్.కోటి రెడ్డి హితవు పలికారు. అతి వేగం, నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలకు మూల హేతువని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే అక్కడ ఉన్న వారు స్పందించాల్సిన విషయాలపైన స్పందిచకుండా ఇతర విషయాలపైన దృష్టి క్రేంద్రీకరించడం బాధాకరమన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే వారి దగ్గరకు వెళ్ళి ప్రథమ చికిత్స అందించాలని సూచించారు. సంభందిత పోలీస్ అధికారులకు గాని డైల్ 100 కు గాని సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. గాయాలు ఎక్కువ ఉన్నట్లు అయితే అంబులెన్స్ కు కాల్ చేసి మాట్లాడాలని స్పష్టం చేశారు. మనకు ఎందుకులే అనే దొరణిలో ఉండకూడదని హితవు పలికారు. ఎప్పుడు ఏ సమయంలో ఎక్కడ రోడ్డు ప్రమాదం జరుగుతుందో ఎవరికి తెలియదని వివరించారు. ప్రయాణికులు రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసి అట్టి వారి ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ రోజులలో ప్రతి ఒక్కరి జీవితంలో రోడ్డు ప్రయాణం అనేది తప్పని సరిగా మారిందన్నారు. రోడ్డు ప్రయాణం లేకుండా మనిషి మనుగడ లేదని చెప్పారు. మనిషి ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే వరకు నేను నువ్వు అని కాకుండా ప్రతి ఒకరం రోడ్డుతో అనుబంధం ఉంటుందని తెలిపారు. జీవితంలో ఇంత ప్రాముఖ్యత ఉన్నటువంటి రోడ్డులను మనం సక్రమంగా, రోడ్డు భద్రత నియమాలను పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తే తీవ్రంగా నష్టపోతామని హెచ్చరించారు. కుటుంబ సభ్యులు ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలు గాని ఉద్యోగులు గాని డ్రైవర్ లు గాని మొదలగు వారు బయటకు వెళ్ళే సమయంలో రోడ్డు భద్రత నియమాలు తప్పని సరిగా పాటించేటట్లు చెప్పాలని జిల్లా ఎస్పి తెలిపినారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే ఆందోళనలు, ధర్నాలు, రాస్తా రోకోలు చేయడం వలన భాదితులకు సత్వరంగా హాస్పిటల్ కు తీసుకోపోవుటలో జాప్యం కలుగుతుందని వివరించారు. ఆందోళనలు, ధర్నాలు, రాస్తా రోకోలు చేసే వారి పట్ల పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించిన వారిపైన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కావున ప్రజలు ఇట్టి విషయాలపైన దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి ఐపిఎస్ తెలిపినారు.

## శస్త్ర చికిత్సాలయం

మాదో అద్భుత శస్త్ర చికిత్సా ప్రపంచం
అనునిత్యం ఎందరికో అభయహస్తమందిస్తాం
ఆపత్కాలంలో ఔదార్యంతో ఆదరిస్తాం
ఆరోగ్య పరిరక్షణకై ప్రతిక్షణం పరితపిస్తాం

సాంత్వన పరిచే ఓదార్పుతో ఆరంభిస్తారు
గతి తప్పిన మానవ జీవన క్రియలను సరిచేస్తాం
అవయవ లోపాల్ని నైపుణ్యంతో సవరిస్తాం

శస్త్ర చికిత్సాలయ నిర్వాహకుల నిరంతర తపన
అనుక్షణం సమన్వయ కర్త సమన్వయ యాతన
నిరంతరం శ్రమించె సోదరసోదరిమణుల చేయూత
రోగుల నిత్యకృత్య సేవలకై కర్మచారుల సహాయం
అపురూపం, అనిర్వచనీయం

మత్తు నిపుణుల మాటల,మందుల మాయాలోకం
నొప్పి నెరుగని వినూత్న ప్రపంచం
శస్త్ర చికిత్స నిపుణుల హస్తకళల చాతుర్యం
సంక్లిష్ట స్థితుల్లో సడలని మనోనిబ్బరం

అనుక్షణం శ్రమిస్తాం పునః జీవితం కల్పిస్తాం
రేయి పగలు తేడాలేదు భోజనపు ధ్యాసేలేదు
ఎదిగిన సాంకేతికతను అవపోసన పట్టేస్తాం
మానవశ్రేయస్సుకై మరుక్షణం అన్వయిస్తాం

మాదో అందమైన ప్రపంచం
క్షణక్షణం ఆస్వాదిస్తు గడిపేస్తాం

**డా: రాఘవేందర్ కోస్గి**
**కన్సల్టెంట్ యురాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్**
**ఏఐజి హాస్పిటల్స్**
**గచ్చిభౌలి**
**హైదరాబాదు**

## ఎ ఐ టి యు సి రాష్ట్ర 17 వ మహాసభలను జయప్రదం చేయండి



వినుకొండ ప్రజాపాలన ప్రతినిధి : మార్చి నెల 6, 7, 8,9 తేదీలలో గుంటూరు నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగునున్న ఏఐటియుసి రాష్ట్ర 17 మహాసభలను విజయవంతం చేయాలని ఏ ఐ టి యు సి అనుబంధ రాష్ట్ర ఏ పి టి డి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ వినుకొండ డిపో అధ్యక్ష కార్యదర్శులు జార్జి విన్సెంట్, పి సాంబశివరావులు ఆర్టీసీ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద కల ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జరిగిన కార్మికుల సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహాసభల ప్రారంభ రోజైన 6 వ తేదీన గుంటూరు నగరంలోని బ్రహ్మానంద రెడ్డి స్టేడియం నుండి వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకు రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేయు వివిధ వర్గాల కార్మిక ఉద్యోగ సంఘాల కార్మికులతో కార్మిక మహా ప్రదర్శన జరుగుతుందని అనంతరం విజ్ఞాన మందిరం ఆవరణలో గొప్ప బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభలో ఏ ఐ టి యు సి జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమర్ జిత్ కౌర్, ఏ ఐ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఓబులేసు, అధ్యక్షులు కామ్రేడ్ ఆర్. రవీంద్రనాథ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె. రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ల నాగేశ్వరరావు, ఏఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జంగాల అజయ్ కుమార్ ఇంకా కార్మిక ఉద్యోగ సంఘాలు నేతలు పాల్గొని ప్రసంగిస్తారు కావున ఈ ర్యాలీ బహిరంగ సభలలో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ నాయకులు మారుతి వరప్రసాద్ బూదాల శ్రీనివాసరావులు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఆర్టీసీ కార్మిక వర్గం యావత్తు ఏఐటీయూసీ రాష్ట్ర 17 వ మహాసభ లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో యూనియన్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, సిసిఎస్ డెలిగేట్ రాంబాబు, మణికంఠ, సూరి, రామాంజనేయులు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.


## రూ. 70 లక్షల వ్యయ్యంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభోత్సవం



మేడిపల్లి, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ డివిజన్లోని లక్ష్మీనారాయణ కాలనీలో రూ 70 లక్షల వ్యయ్యంతో సీసీ రోడ్డు మరియు సత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ కమిటీ హాల్ అదనపు నిర్మాణం దాదాపు రూ 12 లక్షల వ్యయంతో పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, స్థానిక కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డి ఈ నిఖిల్ రెడ్డి, ఎ.ఈ. వసంత , టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం భాస్కర్ రెడ్డి, గడ్డం రవి కుమార్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎం. కె బద్రుద్దీన్, ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి, మస్కా సుధాకర్ ,స్వీట్ హౌస్ రాజు , సూరం శంకర్ జెసిబి రాజు, కాలనీ అధ్యక్షులు పసల లూకాస్ ,అశోక్ గౌడ్ , పెద్ద వెంకట్ రెడ్డి ,నాగేశ్వరరావు , మాచర్ల ప్రతిభ ,సురేందర్ రెడ్డి , పాయసం గోపాల్ ,మధు బాబు బ్రహ్మచారి మీసాల రాములు నరసింహులు చారి లారీ వెంకటయ్య సంజీవ యాదవ్ సాకలి ప్రవీణ శంకరయ్య పాయసం నరసింహ జాకీర్ ఇస్తరాకులు శీను , సుశీల పద్మ అలివేలు తదితరులు పాల్గొన్నారు

## రైల్వే బ్రిడ్జ్ కు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

**ధారూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరారెడ్డి**





వికారాబాద్ బ్యూరో 23 ఫిబ్రవరి ప్రజాపాలన : వికారాబాద్ – తాండూరు ప్రధాన రహదారి లో ఉన్న రైల్వే క్రాసింగ్ వద్ద బ్రిడ్జ్ నిర్మాణం కోసం రానున్న తెలంగాణా రాష్ట్ర బడ్జెట్ లో నిధులు కేటాయించాలని ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా పశ్చిమ ప్రాంతమైన ధారూర్, తాండూరు ప్రాంత ప్రజానీకనికి మరియు అనంతగిరి, కోటపల్లి పర్యాటకులకు ప్రధాన మైన రహదారిలో ఈ క్రాసింగ్ ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రానున్న రాష్ట్ర బడ్జెట్ లో నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని రఘువీరారెడ్డి కోరారు.

## బీరుపూర్ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి జాతర ఆదాయం 17 లక్షలు



బీరుపూర్, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కేంద్రంలో 12 రోజుల జరిగిన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి జాతరలో భాగంగా బుధవారం రోజున హుండీ లెక్కుపు చేశారు. టెండర్లు 4 లక్షల 29 వేలు హుండీ 9 లక్షల 44 వేలు ఆర్జిత సేవల ద్వారా 3 లక్షల 25 వేల 800 వందలు మిశ్రమ బంగారం 13 గ్రాముల 800 మీ.గ్రా. వెండి 2 కిలోల 120 మీ.గ్రా వచ్చినట్లు ఆలయ ఈవో కాంతారెడ్డి చైర్మన్ నెరేళ్ల సుమన్ తెలిపారు. గ్రామ సర్పంచ్ గర్షకుర్తి శిల్పారమేష్ ఇన్స్పెక్టర్ రంగు రాంకిషన్ ధర్మకర్తలు అధికారులు నాయకులు హాజరయ్యారు. ఎస్సై గౌతమ్ పవర్ గట్టి బందోబస్తు నిర్వహించారు.

## నేరాల సంఖ్య తగ్గాలంటే శిక్షల వేగం పెరగాలి..

**రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు జయశ్రీ రెడ్డి**

**బాలికను పరామర్శించి ధైర్యం చెప్పిన మహిళాకమీషన్ సభ్యురాలు**

కాకినాడ,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 23 : సమాజంలో మహిళల పై నేరాలు తగ్గాలంటే శిక్షల వేగం పెరగాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు జయశ్రీ రెడ్డి అన్నారు.తూర్పు గోదావరి జిల్లా, దేవి పట్నం మండలము తున్నూరు గ్రామంలో కన్నతండ్రి అఘాయిత్యానికి గురైన మైనర్ బాలికకు కాకినాడలో వైద్యసేవలు అందిస్తున్నారు.జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన్ స్టాప్ సెంటర్ లో వైద్యు పర్యవేక్షణలో ఉన్న బాలికను,రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు జయశ్రీ రెడ్డి పరామర్శించారు.అన్ని విధాలా ఆదుకుంటామని మనోధైర్యం కల్పించారు.నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామన్నారు. వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఆర్. శైలజను కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు జయశ్రీ రెడ్డి మాట్లాడుతూ కన్నతండ్రి అనే పదానికే మాయని మచ్చను తీసుకు వచ్చాడన్నారు. ఇతను చేసిన ఆకృకృత్యం ముందు దుర్మార్గం కూడా చిన్నపదమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాక్షసులు కూడా ఇలాంటి దారుణాలు చేయలేదన్నారు. జంతువులు కూడా ఇలా ప్రవర్తించవని పేర్కొన్నారు. ఈ నేరానికి పాల్పడిన వ్యక్తి కి ఎంత పెద్ద శిక్షవేసినా చిన్నదే అని విచారం వ్యక్తం చేశారు. బాలిక పై అత్యాచారానికి పాల్పడిన తండ్రికి బతికే అర్హత లేదన్నారు. న్యాయస్థానం కూడా అంత కఠిన శిక్ష విధించాలని కోరుకుంటున్నానని అన్నారు. పోక్సోచట్టం వర్తిస్తుందని వివరించారు. అంతే కాకుండా ఐపిసి 376 ప్రకారం మరణ శిక్ష , కనీసం 20 ఏళ్ళు తక్కువ కాకుండా.. లేదా అతను బతికినంత కాలం జైలు శిక్షవిధించే అవకాశం ఉందని వివరించారు. తండ్రి చేసిన ఈ దుర్మార్గం మీద పోలీసులు కూడా అత్యంత కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్.పి. రవీంద్రబాబును కోరామని చెప్పారు. బాలికకలు వైద్యం అందుతున్నది.. సాధారణ జీవనంలోకి రావడానికి ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందించేలా చూడాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో మాట్లాడటం జరింగదన్నారు. ఇటువంటి నేరాలు జరుగుతున్నాయని ఏ కొంచెం అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ శ్రీ శ్రీ కాల మహా మృత్యుంజయ హెూమం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మల్ రెడ్డి రంగారెడ్డి హాజరు



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 23 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజక వర్గ పరిధిలోని మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కాల మహా మృత్యుంజయ హెూమం, పూర్ణహుతి, జ్యోతిర్లింగాల మహా పడి పూజ కార్యక్రమానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మల్ రెడ్డి రంగారెడ్డి , నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు , స్థానిక నాయకులతో కలసి పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు యువ నాయకులు చిలుక మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొండ్రు ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాల కరపత్రం విడుదల




మధిర ఫిబ్రవరి 23 ప్రజా పాలన ప్రతినిధి : మధిర పట్టణంలోని మృత్యుంజయ స్వామి వారి దేవాలయంలో బుధవారం నాడు వైరా నది ఒడ్డున తేదీ28-02-2022 నుండి తేదీ 04-03-2022 వరకు జరుగు ఉత్సవాల కర పత్రికను దేవాలయ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు మరియు పాలకమండలి ఆధ్వర్యంలో విడుదల చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు పళ్ళపోతుల వెంకటేశ్వరావు, ఇక్బాల్, ప్యారి, పబతి రమేష్, పరిశా శ్రీనివాసరావు, సంపసాల కోటేశ్వరరావు, గుండాల రాధ గుండాల సర్వయ్య తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మధిర ఫిబ్రవరి 23 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బుధవారం నాడు మధిర నియోజకవర్గ శ్యాసనసభ్యులు లిమల్లు భట్టి విక్రమార్కలి సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరం శెట్టి కిషోర్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తాలి చేతుల మీదుగా అందజేశారులబ్ధిదారుల వివరాలులికోటేశ్వరరావు మధిర 39000 లిపుల్లమ్మలిసిద్ధినేనిగూడెం60000 ఈకార్యక్రమంలో సిరిపురం సొసైటీ డైరెక్టర్ లికనక పూడి కరుణాకర్లి మధిర మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు లికోరం పల్లి చంటిలి మధిర మండల ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు లిగొల్లమందల శీనులి మధిర పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు లిషేక్ బాజీలి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్లి కాంగ్రెస్ నాయకులు లిఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రిలి మొదలగు వారు పాల్గొన్నారు.

## పెద్ద బీరవెల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడిగా పెద్ద పోలు కృష్ణయ్య ఏకగ్రీవ ఎన్నిక



బోనకల్, ఫిబ్రవరి 23 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు పెదప్రోలు కృష్ణయ్య గౌడ సంఘం అధ్యక్షుడుగా ఏక గ్రీవముగా ఎన్నికయ్యారు. సెక్రటరీగా కుక్కల కృష్ణయ్య, వైఎస్ ప్రెసిడెంటుగా పంది అచయ్య, సభ్యులుగా మంద బుచ్చయ్య, జమ్ముల నరసింహరావు, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పెద్ద పోలు కృష్ణయ్య మాట్లాడుతూ గౌడ కులస్తుల కొరకు ఎలాంటి సమస్యకైనా ముందుండి సమస్య పరిష్కరించడం కొరకు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా నాపై నమ్మకంతో నాకు గౌడ సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన గౌడ సంఘం నాయకులు రవికుమార్ కు అధ్యక్షుడిగా ఎన్నికైన పెదప్రోలు కృష్ణయ్య , సెక్రెటరీ, సభ్యులు వారికి అభినందనలు తెలిపారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 23 ప్రజా పాలన ప్రతినిధి :యాచారం మండలానికి చెందిన 191మంది లబ్దిదారులకు 1,91,22,156 రూపాయల విలువ చేసే కల్యాణలక్ష్మీ / షాదీముబారక్ చెక్కులను అయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందరికీ అందించడంలో ముందు భాగాన టిఆర్ఎస్ పార్టీ నిలిచిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం తాసిల్దార్ ఎండి మహమ్మద్ అలీ యాచారం జెడ్ పి టి సి చినోల్ల జంగమ్మ యాదయ్య, యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష, సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యవతి రాథోడ్ తండ్రి చిత్రపటానికి నివాళు లర్పించిన కార్పొరేటర్ సుమన్ భూక్య



మేడిపల్లి, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర గిరిజన,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ తండ్రి లింగ్యా నాయక్ మరణం పట్ల బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ కార్పొరేటర్ సుమన్ భూక్య సంతాపం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ సుమన్ భూక్య మంత్రి సత్యవతి రాథోడ్ ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించి, తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సన్నూరు ఎంపిటిసి గోవిందు నాయక్, 21 డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతి రెడ్డి, వెలుగొండయ్యా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేశారు



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 23 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గౌరవ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారి సహకారంతో ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామానికి చెందిన ఎంపల్ల శోభ ,బుడిద కవిత గార్లకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మడుపు వెంకటేష్ , బుట్టి మహేందర్ ముదిరాజ్ ( %జీ=.ఖజ=% ), ఎలుగాపెల్లి శ్రీరామ్ యాదవ్ , గ్రామపంచాయతీ వార్డు సభ్యులు నడికుడి మహేందర్ , గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి ,రాణి , నడికుడి సరిత పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ డిమాండ్ బలపరుస్తూ నిరాహార దీక్ష



మధిర ఫిబ్రవరి 23 ప్రజా పాలన ప్రతినిధిహైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ రాష్ట్ర కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు శ్రీ బక్కని నరసింహులుగారి అధ్యక్షతన నిరుద్యోగుల డిమాండ్స్ ను బల్లపరుస్తూ నిరుద్యోగులకు ఉద్యోగకల్పన గావించాలని సంఘీభావం దీక్ష



నిర్వహించ బడినది ఈ దీక్షలో టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు సెంట్రల్ కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు పార్లమెంట్రీ కమీటీ న బ్యులు మండల టీడీపీ అధ్యక్షులు అనుబంధసంఘాలప్రతినిధులు ఇతర ముఖ్య నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని మాట్లాడారు ఈ దీక్ష లో పాల్గొన్న టిడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం మాట్లాడుతూ రాష్ట్ర పీఆర్ సి నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లక్షల ఉద్యోగుల అవసరం ఉందని ఉన్నవి పోగా ఇంకా ఒక లక్షా 91 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని నివేదికలో చెప్పారని కాన వెంటనే తదనుగుణంగా ఖాళీలను భర్తీ చేసేందుకు నోటీఫికేషన్స్ వెంటనే ఇచ్చి రాష్ట్ర అవతరణకు ప్రాణాలు అర్పించిన కుటుంబాలను దృష్టినందుంచుకొని అయినా మరిన్ని నిరుద్యోగుల బలవన్మరణాలు సంభవించకుండా వారి సమస్యలను తాత్సారం చేయకుండా పరిష్కరించాలని టిడిపి తరపున డిమాండ్ చేశారు భర్తీ చేసే గడువులోపల హామీ నిచ్చిన విధంగా ఒక్కక్కరికి 3500 రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల డిమాండ్స్ నెరవేరే అంతవరకు టీడీపీ పోరాడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు రామనదంతోపాటు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మైనీడు జగన్మోహన్ రావు బోనకల్ ,మధిర మండలాల టీడీపీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ మార్నీడు పుల్లారావు ఖమ్మం పరిధిలోని రాష్ట్ర జిల్లా మండల అనుబంధ టీడీపీ నాయకులు దీక్షలో పాల్గొన్నారు కార్యక్రమం జయప్రదం చేశారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

## మిట్ట కంకల్ గ్రామంలో సొంత నిధులతో మినీ లైబ్రరీ భేరీ రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి – ప్రజా పాలన : జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత, ప్రజలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని జ్ఞానసముపార్జన పొంది ఉన్నత స్థాయిలకు ఎదగాలని అన్నారు. ప్రాచీన, మధ్య ప్రస్తుత అంశాలకు సంబంధించిన ప్రతి విషయం గ్రంథాలయాల్లో ఉంటాయన్నారు. గ్రంథాలయాలు విజ్ఞానంతో పాటు మేధాసంపత్తిని పెంపొందిస్తాయి అన్నారు. గ్రంథాలయాల వల్ల సమాజంలో జరుగుతున్న విషయాలు తెలియడంతో పాటు విజ్ఞానం పెరుగుతుందని అన్నారు. కందుకూరి వీరేశలింగం గారు ,"చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పుస్తకం కొనుక్కో" అన్నారు అని గుర్తుచేసుకున్నారు. ఒక మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానం. ఒక మంచి పుస్తకాన్ని ఒకసారి చదివితే ఒక్క కొత్త స్నేహితున్ని పొందునట్టుంటది. అదే పుస్తకాన్ని మరల మరల చదివితే పాత స్నేహితుల్ని కలిసినట్టు ఉంటది. కాబట్టి అందరూ గ్రంథాలయాలను సందర్శించి జ్ఞానసముపార్జన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## సొంత స్థలాలలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించాలని సిపిఐ డిమాండ్




వైరా. అర్హులైన పేదలందరికీ వారి సొంత స్థలాలలో 10 లక్షలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం సిపిఐ ఆఫీస్ లోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల కార్యదర్శి ఇ ఇ గోపాల్ రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గత కఅనేక సంవత్సరాలుగా అర్హులైన పేదలకు ప్రభుత్వమే ఇల్లు మంజూరు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన సొంత జాగాలో ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు మూడున్నర సంవత్సరాలు అయినా అమలు కాలేదని విమర్శించారు 57 సంవత్సరాలు పైబడిన వారందరూ వృద్ధాప్య పెన్షన్ కు ఎదురుచూస్తున్నారని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మిట్టపల్లి ఏఐటీయూసీ జిల్లా నాయకులు అశోక్ కొండ రామకృష్ణ కృష్ణ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన మండల బీఎస్పీ నాయకులు





బోనకల్, ఫిబ్రవరి 23 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందపురం (ఎల్) గ్రామానికి నీకి చెందిన వెంగళ కృతిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గోవిందపురం లో ఆరో తరగతి చదువుతోంది తను సాయంత్రం వేళల్లో తన కింది తరగతుల వాళ్ళకి 50 మందికి పైగా రోజు ట్యూషన్ చెబుతుండగా బోనకల్ మండలం కు చెందిన బీఎస్పీ మండల కన్వీనర్ గంధం వంశీ, మండల కార్యదర్శి కనకపూడి కళ్యాణ్ వారిని గమనించి అ ట్యూషన్ లో ఉన్న 50 మందికి నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంధం వంశీ మాట్లాడుతూ చదువు అనేది మనిషిని అంధకారంలో నుంచి బయటకు తీసుకొచ్చి వెలుగులు నింపేది చదువు ఒక్కటే అని, పిల్లలందరూ మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చాలని తెలియచేశారు. అలాగే చదువుకు సంబంధించిన బుక్స్, అండ్ స్టేషనరీ మెటీరియల్స్, స్పోర్ట్స్ ఐటమ్స్ కూడా భవిష్యత్ లో అందిస్తామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ బోనకల్ మండల కార్యదర్శి కనక పూడి కల్యాణ్,తడికమల్ల మనోజ్,వేణు,జీవన్,సిద్ధు, రఘు,విష్ణు, కమల్ రాజ్ ,కర్ణం డాక్టర్,వెంకట్, గార్లపాడు బిఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర పట్టణ బీజేపీ సంస్థగత నిర్మాణం పై సమావేశం



మధిరఫిబ్రవరి 23 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు బిజెపి బూత్ స్థాయి బిజెపి పార్టీ నిర్మాణం కొరకు చర్చించుటకుఈసమావేశానికిజిల్లాసంఘటనప్రముఖ్,ఆర్గనైజేషన్ కార్యదర్శి,కొండా హరీష్ జి,ముఖ్య అతిధిగా వచ్చి బీజేపీ పార్టీ నిర్మాణం పై చర్చించటం జరిగింది, పార్టీ ని బూత్ స్థాయి నుండి నిర్మాణం చేసుకుంటూ బీజేపీ పార్టీని ఈ ప్రాంతములో బలమైన శక్తి గా నిల్పటం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమములో బీజేపీ పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, చిలువేరు సాంబాశివారావు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు, బీజేపీ సీనియర్ నాయకులు %ణజఅ% సోమేశ్వరావు, కొనా నరసింహారావు ,పట్టణ ప్రధాన కార్యదర్శులు పగడాల నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు మాదిరాజ్ సాయిరాం,ఓబీసీ మోర్చా ఖాజామియా, మైనార్టీ మోర్చా, %ఎం% గౌస్, చాట్ల సందీప్, శివరాజ్ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన చాంద్ బేగం






మధిర ఫిబ్రవరి 23 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం మాటూరుగ్రామం బుధవారం నాడు ఉపాధ్యాయురాలుజిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీమతి మహమ్మద్ చాంద్ బేగం 12 రకాల భాషల వర్ణమాలను మిర్రర్ ఇమేజ్ లో 30 నిమిషాల్లో పూర్తి చేసినందుకు గాను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు చాంద్ బేగంను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేస్తూ మెడల్ , మెమెంటో, సర్టిఫికెట్ బ్యార్జ్, పెన్, బుక్ ఆఫ్ రికార్డు స్టిక్కర్స్ పంపించగా, ఆ అవార్డును మధిర మండల విద్యాశాఖ అధికారి శ్రీ వై ప్రభాకర్ చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ సందర్భంగా యంఇఓ శ్రీ వై ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే పలు అవార్డులు అందుకున్న చాంద్ బేగం జాతీయ స్థాయిలో కూడా అవార్డుకు ఎంపిక కావడం విద్యాశాఖకు గర్వ కారణమయ్యారని ఈ ఒరవడిని ముమ్మందు కొనసాగిస్తూ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాటూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయికృష్ణమాచార్యులు ఎస్ఎంసి చైర్మన్ శ్రీ మెడిశెట్టి రామకృష్ణారావు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ కొత్త పింఛన్లు అమలు చేయాలి



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 23 ప్రజాపాలన ప్రతినిధి :గత మూడు సంవత్సరాలుగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, కల్లుగీత కార్మికులు కొండంత ఆశతో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఎదురు చూస్తున్నారు అని కొత్తపల్లి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కంబాలపల్లి జంగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వృద్ధులు, వితంతువులు, కొత్త పింఛన్ కోసం దరఖాస్తు చేసుకొని పింఛన్ల కోసం ఎదురు చూస్తూ మండల్ పరిషత్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ నిరాశతో వెను తిరుగుతున్నారు అని అన్నారు. ఆసరా పింఛన్లు గత ప్రభుత్వాల కంటే మా ప్రభుత్వమే ఎక్కువ డబ్బులు ఇస్తుందని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత మూడు సంవత్సరాలుగా ఏ ఒక్కరికి కూడా కొత్త పింఛన్లు అమలు చేయలేదని,57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పింఛన్లకు అర్హులని తేల్చడంతో అర్హులైనవారు అప్లై చేసుకున్నారు అని అన్నారు. వితంతువుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం వ్యాపారానికి చిక్కి మత్తుకు బానిస అనారోగ్య కారణాలతో రోడ్డు ప్రమాదంలో చిన్న వయసులోనే భర్తలను కోల్పోయి బ్రతికే భారమై కొత్త పింఛన్ల కోసం అప్లై చేసుకున్న రాకపోవడంతో వాళ్ల జీవితాలు ఆగమైతి ఉన్నాయని అన్నారు అర్హులైన అందరికి కొత్త పింఛన్లు వెంటనే అమలు చేయాలి లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఉన్నత పాఠశాల

నేను తొమ్మిదో తరగతినుండి నాతోటి విద్యార్థుల పరీక్షా పత్రాలు దిద్ది మార్కులు వేసే అవకాశం వచ్చింది. సార్లు విద్యార్థులు ఎక్కువ ఉండడం వల్ల పనిభారం పెరిగి మాకు అప్పగించే వాళ్లు. కొన్ని ఆన్సర్ పేపర్లను దిద్ది చూపించి దేనికెన్ని మార్కులు వెయ్యాలో, ఎలా వెయ్యాలో గ్రేస్ మార్కులు ఎన్ని కలపాలో వివరించే వాళ్లు. పరీక్షా పత్రాలు దిద్దడంలో ఎంతో ఉత్సాహం, ఆనందం కలిగేది. ఎవరు ఎలా రాశారో తెలిసేది. ఆన్సర్ షీట్లో చివరన మిగిలే తెల్ల కాగితాలను చింపుకొని రఫ్‌నోట్ బుక్ కుట్టించుకోడానికి వాడుకునే వాళ్లం. నాలాగే కొక్కుల మారుతి, ఉప్పులంచ శంకర్, మరొక స్నేహితుడు ఇలాగే పేపర్లు దిద్దేవాళ్లం.

మా చురుకుదనం గమనించి ఉపాధ్యాయులు 9వ తరగతి నుండి 12వ తరగతి దాకా త్రైమాసిక, అర్థసంవత్సర, వార్షిక పరీక్షాపత్రాలు దిద్దేపనిని అప్పగించారు. ఎంతో ఉత్సాహంగా నేను ఆ పని చేసేవాడ్ని. ఈ పని చేయడంలో నాకు గొప్ప అనుభవం లభించింది. తద్వారా ఒకే ప్రశ్నకు ఎన్ని విధాలుగా తోటివిద్యార్థులు జవాబులు రాస్తారో తెలుసుకోగలిగాను. అలా నాలో పరిశీలనాశక్తి అభివృద్ధి చెందింది. అందరి జవాబు పత్రాలను చదవడంతో అనేక విషయాలు తెలిసి ఆత్మవిశ్వాసం పెరిగి మరింత ఎక్కువగా మార్కులు తెచ్చుకొనేవాన్ని. చాలాసార్లు నాకు నేనే మార్కులు ఇచ్చుకొనేవాణ్ణి.

తొమ్మిదో తరగతి చదువుతున్నప్పుడు 1963లో ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టారు. ఎంతో ఉత్సాహంగా చాలామందిమి చేరాము. ఇంగ్లీషులో సైన్స్, లెక్కలు చదవడం చాలా కష్టంగా వుండేది. అయినాసరే పట్టుదలతో చేరాము. కానీ ఇంగ్లీషు మీడియం చెప్పడానికొచ్చిన కొత్తసార్లు వేరే మంచి ఉద్యోగం దొరికిందని స్కూలు వదిలేసి వెళ్ళిపోయారు. దాంతో ఇంగ్లీషు మీడియం ఆగిపోయింది. అలానే పదో తరగతిలో టైపు రైటింగ్, షార్ట్‌హ్యాండ్ నేర్పడానికి ఒక కొత్త టీచర్ వచ్చారు. మూడు నెలలు చదువు చెప్పి వేరే ఉద్యోగం వచ్చిందని వెళ్ళిపోయాడు. అలా పి.బి.టి.డి.చే.జే. అని నేర్చుకున్న షార్ట్‌హ్యాండ్ అక్కడితో ఆగిపోయింది.

స్కూల్లో నవారునేత నేర్పేవాళ్లు. వడ్రంగం పని నేర్పడానికి నజారే జాఫర్ టీచర్‌గా వుండేవాడు. మా కన్నా ముందు బ్యాచ్‌లకు కుండలు చేయడం, బట్టలు నేయడంకూడా నేర్పేవారని చెప్పేవాళు. వడ్రంగం క్లాసులో కొంత పని నేర్చుకొన్నాము. జాఫర్ సారు కూడా బరిగెతో కొట్టేవాడు. ఆయన నోరు చాలా పెద్దది. చాలాభయం వేసేది. అయితే సాయిబలి సారులాగా కొట్టడం కొట్టడం కోసమే అన్నట్టు పగబట్టినట్టు కొట్టేవాడు కాదు. పని నేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో కొట్టినట్టు అనిపించేది. అందువల్ల ఆయన పట్ల భయమే తప్ప కోపం, ద్వేషం కలగలేదు. పైగా ఆ పని ఎంతో ఉపయోగకరమైనది.స్కూల్లో వాలీబాల్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, హాకీ, తీన్‌కుటి, బ్యాడ్మింటన్ ఆటలు ఆడుతుండేవాళ్లం. అయితే మా కన్నా సీనియర్ విద్యార్థులు బాల్‌ను, గ్రౌండ్‌ను మాకు దొరకనిచ్చే వాళ్లు కాదు. పిఇటి సార్లకు చెప్పి మాకు కొంతసేపు ఇచ్చేట్టు చేసుకునే వాళ్లం. స్కూల్లో విద్యార్థి సంఘం ఉండేది. విద్యార్థులకు టైంటేబుల్ తయారు చేయడానికి ప్రత్యేకంగా రామ్‌సింగ్, నారాయణరెడ్డి సార్లు కృషి చేసే వాళ్ళు. టీచర్లు ఎప్పుడు ఎవరు వెళ్ళిపోతారో, లీవ్ పెడతారో వాటన్నిటిని సమన్వయిస్తూ వెంటదివెంట కొత్త టైంటేబుల్లు తయారు చేస్తుండేవాళ్లు. ఇంతకుముందు చెప్పినట్టు స్కూల్లో నల్లకోటును స్కూల్ డ్రెస్‌గా ముద్దు రామకృష్ణయ్య తప్పనిసరి చేశాడు. ఆ నల్లకోటు బదులుగా అమ్మ నాన్న కోటును వేసుకొమ్మని పైసల్లేవని నిరాకరించింది. ఆ కోటు పనికి రాదు. చివరకు ఏడవగా, ఏడవగా తక్కువ ధర బట్ట తీసుకొని నల్ల కోటు కుట్టిస్తే అది సగం రంగు వెలిసిపోయింది. అది వేసుకోవడం కష్టంగా వుండేది. పంద్రాగస్టు, చెబ్బీస్ జనవరి పండగ సందర్భంగా ఊరంతా స్కూలు విద్యార్థులం ఊరేగింపు తీసేవాళ్లం. స్వాతంత్ర్యానికి సంబంధించిన నినాదాలు ఇచ్చే వాళ్లం. ఉదయం ఐదు గంటలకులేచి స్నానం చేసి ప్రభాత భేరిలో పాల్గొడం ఒక దేశభక్తి చిహ్నంగా, ఉత్సాహంగా వుండేది.

పదో తరగతికి వచ్చాక పెద్దవాన్నయ్యానని అనిపించింది. ఇంట్లో నడుస్తుంటే మట్టితో అలికిన భూమి ప్రతిధ్వనించేది. మెల్లగా నడువురా దిష్టి తగుల్తుంది అని అమ్మ అంటుండేది. అమ్మ కళ్లల్లో నేనెదగడం ఒక వెలుగు. బాగా ప్రేమగా మాట్లాడేది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# పోలియో చుక్కలు వేయించండి... చిన్నారులను రక్షించండి

## జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్



వికారాబాద్ బ్యూరో 23 ఫిబ్రవరి ప్రజాపాలన : జిల్లాలో 0-5 సంవత్సరాలు వయసు గల పిల్లలందరికి రెండు చుక్కలు పోలియో మందు వేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో వైద్య అధికారులతో ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశంలో అయన మాట్లాడుతూ , ఈ నెల 27-02-2022 న, మరియు 28-02-2022 , 01-03-2022 తేది లలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 0-5 వయసు గల 93,232 మంది పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేసే విధంగా డీఈఓ, డిపిఓ, డిడబ్ల్యూఓ అధికారులు వైద్య సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో, అర్బన్ ప్రాంతాల్లో, మున్సిపాలిటీ లలో 670 పోలియో బూత్ లు ఏర్పాటు చేసి అర్హత గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలియో పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మండలం, మున్సిపల్ పరిధిలో ర్యాలీలు నిర్వహించి ప్రచారం చేయాలని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు పోలియో కార్యక్రమం నిర్వహించే తేదిలు, బూత్ వివరాలు తెలియజేయాలని, ప్రతి ఒక్కరికి పల్స్ పోలియో చుక్కలు వేసుకునేలా ప్రచారం చేయాలనీ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం ఉన్నందున సంబంధిత అధికారులు పోలియో బూత్ లను ముందుగానే సిద్ధం చేసుకొని బూత్ లలో నీటి వసతి, కుర్చీలు, ఇతర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ, బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర రద్ది ప్రాంతాలలో పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్ లను ఏర్పాటు చేసి బూత్ వివరాలు, తేది, సమయం అన్ని వివరాలను తెలియపరచాలని అన్నారు. పోలియో చుక్కలు వేయించుకొని చిన్నారులకు ఈ నెల 28న మరియు మార్చి, 1వ తేదీన ఎ.ఎన్.ఎం లు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఉన్న ఐదేల్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయంచాలని తెలిపారు. జిల్లాలో అర్హత గల చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖలు పూర్తి సహకారం అందించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లాను పోలియో ఫ్రీ జిల్లాగా మార్చేందుకు అందరు సమిష్టిగా కృషి చేయాలని అధికారులను కోరారు.పోలియోతో పాటు 05 సంవత్సరాలు, 07 టీకాలు అనే నినాదంతో 0-6-10-14 వారాలు 10 నెలలు, 16 నెలలు, 05 సంవత్సరాలు చొప్పున 07 సార్లు టీకాలు వేయించుకొని తమ పిల్లలకు అన్ని రకాల వ్యాధులతో సంరక్షించుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యా అధికారి తుకారం, డిప్యూటీ డియంహెచ్ఓ జీవరాజ్, డి.ఇ.ఓ. రేణుకా దేవి, డి.పి.ఓ. మల్లారెడ్డి, డిడబ్ల్యూఓ లలితాకుమారి, డాక్టర్ అరవింద్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలిత, డబ్ల్యూహెచ్ఓ మెడికల్ ఆఫీసర్ మురహరి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను అభివృద్ధి చేసుకుందాం

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 23 ఫిబ్రవరి ప్రజాపాలన : ప్రభుత్వ బడులను అభివృద్ధి చేసి విద్యా ప్రమాణాలకు కృషి చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సూచించారు. బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లి" మన ఊరు మన బడి"లి కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలను, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని ప్రక్రియలు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి లిమన ఊరు మన బడిలి కార్యక్రమంతో పాఠశాలల రూపురేఖలు మారనున్నాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బి.విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, జడ్పీటీసీలు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 22వ వార్డులో ముమ్మరంగా అభివృద్ధి పనులు



మధిర ఫిబ్రవరి 23 ప్రజాపాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు కౌన్సిలర్ కట్ట గాంధీ ఆధ్వర్యంలో22 వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ కట్టా గాంధీ ఆధ్వర్యంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు కొనసాగుతు న్నాయి.బుధవారం అభివృద్ధి పనుల్లో బాగంగా డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టినారు ప్రజలు కౌన్సిలర్ చెప్పిన ప్రకారం గా పనులకు వేగవంతం చేయటంలో వార్డులో ఉన్న ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు వార్డు కౌన్సిలర్ కి అభినందనలు తెలుపుతున్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం.. వినాయకుడి గుడిలో అన్నదానం



మధిర ఫిబ్రవరి 23 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు వినాయకుడి గుడి దగ్గర దాతల సహకారంతో అన్న దానం అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని వినాయకుడి గుడి మాజీ చైర్మన్ కోన జగదీష్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో వేంచేసి ఉన్న వినాయకుడి గుడి వద్ద తుమ్మలపల్లి పుల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమార్తె అల్లుడు పాగి పార్వతి బాలస్వామి దంపతులు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు ప్రతి బుధవారం దాతల సహకారంతో అన్నదానాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్నదానాలకు ఆర్థిక సహాయం అందజేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి బుధవారం అన్నదానం చేసే దాతలు 9848455832 నెంబర్లో సంప్రదించవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దాతలు పాగి శశాంక్ అనూష పాల్గొన్నారు.

# న్యాయవాది ఎండీ అక్బర్ నీ సన్మానించిన కొడిమ్యాల మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు



కొడిమ్యాల, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలం లోని హిమ్మత్ రావు పేట్ గ్రామంలో ఇటీవలే ఏల్ఏల్ బి నీ పూర్తిచేసుకొని తెలంగాణా హై కోర్టు హైదరాబాద్ లో న్యాయవాదా పట్టా పొందిన టీఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఎండీ అక్బర్ నీ ఈ రోజు పునుగోటి కృష్ణారావు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో తిర్మలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, రైతు విభాగం అధ్యక్షులు బండి రాజేందర్,ఉపసర్పంచ్ ఐలయ్య టీఆర్ఎస్వి ఉపాధ్యక్షులు ఎస్ వేణు, నాయకులు నిలగిరి విద్యాసాగర్ రావు, బోలుమల్ల గంగరాజాం,భాస్కర్, కోకుల్లా భాస్కర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# టిఆర్ఎస్ యువజన విభాగం మధిర నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గా కూన నరేందర్ రెడ్డి నియామకం



మధిర ఫిబ్రవరి 23 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం సిరిపురం గ్రామం చెందిన నరేంద్ర కు నియోజకవర్గ యువజన కన్వీనర్ నియమిస్తూ బుధవారం నాడు యువజన నియోజకవర్గ కన్వినర్ నియమిస్తూరీ పత్రాన్ని అందించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య తెలంగాణ రాష్ట్రసమితి టిఆర్ఎస్ యువజననియోజకవర్గ కో - ఆర్డినేటర్ గా మధిర మండలం, సిరిపురం గ్రామానికి చెందిన కూన నరేందర్ రెడ్డి నియామకం అయ్యారు..బుధవారం నాడు ఖమ్మం లో నియామక పత్రాన్ని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా యువజన విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య అందజేశారు.. ఈ సందర్భంగా నూతనంగ్గా ఎన్నికైన యువజన కన్వీనర్ మాట్లాడుతూ అందర్నీకెలుపుకుంటూ కెసిఆర్ ప్రభుత్వంం చేసే సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయని మన రాష్ట్రాన్ని చూసి మనల్ని ఆదర్శంగా తీసుకుంటున్నారని వారు తెలిపారు అందులో భాగంగా కేసీఆర్ ప్రభుత్వం రైతుకు దేశంలో ఏ రాష్ట్రం చేయునవిమనరాష్ట్రంలో అమలు అవుతున్నాయి రాష్ట్రానికి రైతు వెంట ఉండే ప్రభుత్వం తెలిపారు నాక్కుు ఇచ్చిన ఈ బాధ్యత అందర్నీకెలుపుకుంటూ ముందుక్కు వెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్లూరి హరీష్ బాబు, యువజన విభాగం మధిర మండల అధ్యక్షులు అబ్బూరి రామన్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడిపై సమీక్ష సమావేశం...



సారంగాపూర్, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో మన ఊరు మనబడి కరేక్రమంపై పాఠశాలల ఉపాధ్యాయులు ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచులు విద్యాకమిటి ఛైర్మన్ల తో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ కోల జమునశ్రీనివాస్ జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్ ఎంపీటీసీలు జోగినపల్లి సుధాకర్ రావు ఏలేటి మమత భూక్య లావణ్య ప్రత్యేక అధికారి శివాజీ ఎంపీడీవో వెంకటేశం ఏపీఎం శశికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరోనా ఎక్స్ గ్రేషియాచెక్ అందజేత



నస్పూర్, ఫిబ్రవరి 23, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీరాంపూర్ ఏరియాలోని పర్సనల్ డిపార్ట్మెంట్ లో సర్ఫేస్ జనరల్ మజ్దూర్గా పనిచేస్తూ ఇటీవల కరోనాతో మరణించిన మెరుగు ఎల్లయ్య కుటుంబ సభ్యులకు సింగరేణి తరఫున ఇచ్చే 15 లక్షల రూపాయల చెక్కును శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం. సురేష్ చేతులమీదుగా ఆయన భార్య మెరుగు మాధవికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కె.హరి నారాయణ గుప్తా, డీజీఎం (పర్సనల్ ) పి . గోవిందరాజు , సీనియర్ పీఓ పి. కాంతారావు తదితరులు పాల్గొన్నారు.


# నూతన తాసిల్దార్ కు సన్మానం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి23( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని కొత్తగా వచ్చిన తాసిల్దార్ మహేశ్వర్ ను మండలంలోని నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం తాసిల్దార్ కు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ సభ్యుడు దోమకొండ చిన్న రాజన్న మరియు దొంతుల తుకారం మరియు, జంగా విజయ్ మరియు బండలింగాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జంగా స్వామి పాల్గొన్నారు.

# సినిమాస్కోప్


## 'భీమ్లా నాయక్' ట్రైలర్ మామూలుగా లేదన్న చరణ్!



పవణ్ కల్యాణ్ – రానా ప్రధానవైన పాత్రలను పోషించిన 'భీమ్లా నాయక్' నుంచి ఈ నెల 21వ తేదీన ట్రైలర్ ను వదిలారు. నిజానికి అదే రోజున ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించి ఆ వేదిక ద్వారా ఈ ట్రైలర్ ను రిలీజ్ చేయాలనుకున్నారు .. కానీ కొన్ని కారణాల వలన ప్రీ రిలీజ్ ఈవెంట్ ను జరపడం కుదరలేదు .. ట్రైలర్ ను మాత్రం రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ ను ఇలా వదలడమే ఆలస్యం .. అలా [illegible] దూసుకుపోయింది. పవన్ – రానా పాత్రలను ప్రధానంగా చేసుకుని ఈ ట్రైలర్ ను కట్ చేశారు. యాక్షన్ .. ఎమోషన్ ను కలుపుతూ వదిలిన ఈ ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో ఈ ట్రైలర్ చూసిన సినీ ప్రముఖులు చాలామంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా టీమ్ పై ప్రశంసలను కురిపిస్తున్నారు. తాజాగా ఆ జాబితాలో చరణ్ కూడా చేరిపోయాడు. ఈ సినిమా ట్రైలర్ గురించి చరణ్ స్పందిస్తూ .. "భీమ్లా నాయక్' ట్రైలర్ ఎలక్ట్రిఫయింగ్ .. పవన్ కల్యాణ్ గారి యాక్షన్ .. ఆయన చెప్పే ప్రతి డైలాగ్ పవర్ఫుల్. నా మిత్రుడు రానా పెర్ఫార్మెన్స్ అండ్ ప్రెజెన్స్ అద్భుతం. త్రివిక్రమ్ గారు .. సాగర్ చంద్ర .. నిత్యామీనన్ .. సితార బ్యానర్ .. తమన్ .. అందరికీ కూడా ఆల్ ది బెస్ట్" అంటూ ట్వీట్ చేశాడు. ఈ సినిమాలో పవన్ భార్య పాత్రలో నిత్యామీనన్ నటించగా .. రానా సరసన సంయుక్త మీనన్ అలరించనుంది. త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే అందించిన ఈ సినిమాకి తమన్ సంగీతాన్ని సమకూర్చాడు. ఇప్పటికే ఈ సినిమా పాటలకు మంచి రెస్పాన్ వచ్చింది. సాగర్ కె చంద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సముద్రఖని .. రావు రమేశ్ .. మురళీశర్మ .. రఘుబాబు కనిపించనున్నారు. ఈ రోజు సాయంత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుపుకుంటున్న ఈ సినిమా ఈ నెల 25వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక చరణ్ విషయానికి వస్తే ఆయన చిరంజీవితో కలిసి నటించిన 'ఆచార్య' విడుదలకు సిద్ధమవుతోంది. ఆ తరువాత సినిమాను ఆయన శంకర్ దర్శకత్వంలో చేస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా రెండు షెడ్యూల్స్ ను పూర్తి చేసుకుంది. ఆ తరువాత సినిమాను ఆయన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో చేయనున్నట్టు ఒక వార్త షికారు చేస్తోంది. నెక్స్ట్ ప్రాజెక్టులు సుకుమార్ .. కొరటాలతో ఉండనున్నట్టుగా ఒక టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం మెగా అభిమానులంతా 'ఆచార్య' పైనే దృష్టి పెట్టారు. మరి ఈ సినిమా సంచలనానికి తెరతీస్తుందేమో చూడాలి.

## మెగా హీరో ఫ్యాన్స్ డిజప్పాయింట్ అయ్యారా?

ఈ మధ్య బిగ్ స్టార్స్ మూవీస్ కారణంగా చాలా వరకు చిత్రాల రిలీజ్ డేట్ లు మారుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే మెగా హీరో అభిమానుల్ని డిజప్పాయింట్ చేసిందట. వివరాల్లోకి వెళితే...మెగా హీరో వరుఫ్ తేజ్ ఈ ఏడాది బ్యాక్ టు బ్యాక్ రెండు భారీ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రావాలని ప్లాన్ చేసుకున్నారు. సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ తో కలిసి వరుణ్ తేజ్ నటించిన చిత్రం ఎఫ్ 3 స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో సోలోగా నటించిన గని రిలీజ్ కు రెడీ అయ్యాయి. ఈ రెండు చిత్రాలు కూడా వాయిదా పడిన విషయం తెలిసిందే. ఇదే వరుష్ ఫ్యాన్స్ ని నిరుత్సాహానికి గురయ్యారట. ఈ రెండు చిత్రాల్లో వరుణ్ గని మూవీ కోసం చమటోడ్చాడు. బాక్సర్ గా కనిపించడంలో భాగంగా కఠోరంగా శ్రమించారు. ఈ మూవీని ఫిబ్రవరి 25న రిలీజ్ చేయాలనుకున్నారు. భీమ్లా నాయక్ రిలీజ్ డేట్ ప్రకటించకపోవడంతో వేమే వచ్చేస్తున్నామంటూ గని టీమ్ ప్రకటించింది. ఆ తరువాతే భీమ్లా నాయక్ టీమ్ వేమూ వచ్చేస్తున్నామంటూ ప్రకటించడంతో చేసేది లేక పవన్ కల్యాణ్ భీమ్లా నాయక్‌తో క్లాష్ కావడం ఇష్టలేదని చిత్ర బృందం తమ గని రిలీజ్ ని వాయిదా వేస్తున్నట్టుగా ప్రకటించింది. భీమ్లా నాయక్ రిలీజ్ అవుతున్న నేపథ్యంలో మా చిత్ర రిలీజ్ ని పోస్ట్ పోన్ చేస్తున్నామని త్వరలోనే కొత్త రిలీజ్ డేట్ ని ప్రకటిస్తామని సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా వెల్లడించింది. అంతే కాకుండా పవన్ కల్యాణ్ పవర్ ఫుల్ మూవీని బిగ్ స్క్రీన్ పై ఎంజాయ్ చేయడానికి ఫ్యాన్స్ లాగే తామూ ఎదురుచూస్తున్నామని ప్రకటించింది. గత కొన్ని నెలలుగా వివిధ కారణాల వల్ల గని రిలీజ్ పలు మార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఇదే తరహాలో ఎఫ్ 3 రిలీజ్ కూడా మారుతూ వస్తున్న విషయం తెలిసిందే. మార్చిలో విడుదల కావాల్సిన ఎఫ్ 3 ని కూడా వేకు మార్చడంతో ఫ్యాన్స్ ఫీలవుతున్నారట. తమహీరో కష్టపడి చేసిన ప్రాజెక్ట్ ని అనుకున్న సమయంలో చూడలేకపోతున్నామని బాధపడుతున్నారట. గనిలో బాలీవుడ్ హీరోయిన్ సయీ మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తోంది. కీలక పాత్రల్లో కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర నటిస్తుండగా వరుణ్ కి గురువుగా బాలీవుడ్ స్టార్ సునీల్ శెట్టి కనిపించబోతున్నారు. కిరణ్ కొర్రపాటి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ మూవీ ని అల్లు బాబి సిద్దూ ముద్ద నిర్మిస్తున్నారు.




## రామ్ కోసం రంగంలోకి భారీ అందాల భామ!

టాలీవుడ్ తెరపై ఒకప్పుడు ప్రేక్షకులకి అదనపు అందం అవసరమైనప్పుడు ముంబై భామలను రంగంలోకి దింపేవారు. ఆ ముద్దుగుమ్మలు అలా తెరపై మెరిసి మాయమయ్యేవారు. ఆ తరువాత కాలంలో కథానాయికల నటనకి గల ప్రాధాన్యత తగ్గుతూ .. వాళ్ల గ్లామర్ కి ప్రాముఖ్యత పెరగడం మొదలైంది. దాంతో గ్లామరస్ కథానాయికలకు రెడ్ కార్పెట్ పడిపోయింది. అప్పటి నుంచి ముంబై భామల జోరు పెరగడం మొదలైంది. మధ్యలో మలయాళ భామలు కూడా ఎంట్రీ ఇచ్చేసి తామేమీ తక్కువ తినలేదని నిరూపిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో తెలుగులో ఇప్పుడు ఎక్కడ చూసినా పాన్ ఇండియా అనే మాట వినిపిస్తోంది. స్టార్ డమ్ ఉన్న చాలా మంది హీరోలు తమ సినిమాలు తెలుగుతో పాటు ఇతర భాషల్లో విడుదల కావాలని కోరుకుంటున్నారు. అక్కడ మార్కెట్ పరంగా హెల్ప్ కావడాలంటే అన్ని ప్రాంతాల్లో బాగా క్రేజ్ ఉన్న .. బాగా తెలిసిన హీరోయిన్స్ కావాలి. అలా ఉండే అవకాశం ఒక్క బాలీవుడ్ బ్యూటీలకి మాత్రమే ఉంది. అందువలన వాళ్లకి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం మొదలుపెట్టారు. అలా ఇటీవల కాలంలో బాలీవుడ్ నుంచి దిగుమతి అవుతున్న హీరోయిన్స్ సంఖ్య పెరుగుతోంది. ఇటీవల కాలంలో 'సాహో' కోసం శ్రద్ధా కపూర్ .. 'భరత్ అనే నేను' కోసం కియారా అద్వాని .. 'లైగర్' కోసం అనన్య పాండే .. 'ఆర్ ఆర్ ఆర్' కోసం అలియా భట్ ను రంగంలోకి దింపారు. తాజాగా ఈ జాబితాలో మరో బాలీవుడ్ హీరోయిన్ పేరు వినిపిస్తోంది .. ఆ అందాల మందారం పేరే 'పరిణీతి చోప్రా'. బాలీవుడ్ కుర్రాళ్ల మనసులను భారీగానే దోచుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతానికి మాంఛి ఊపు మీదే తన జోరును కొనసాగిస్తోంది. ఇటీవల అక్కడ తన పారితోషికం కూడా పెంచేసింది. ఈ నేపథ్యంలో ఆమె తెలుగు తెరకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. రామ్ హీరోగా బోయపాటి ఒక భారీ బడ్జెట్ సినిమా చేయడానికి రంగంలోకి దిగాడు. శ్రీనివాస చిట్టూరి ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇటీవలే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటన వచ్చింది. ఈ సినిమా షూటింగు ఇంకా మొదలుపెట్టక ముందే ఇది పాన్ ఇండియా సినిమా అని చెప్పేశారు. తెలుగుతో పాటు తమిళ .. మలయాళ .. కన్నడ .. హిందీ భాషల్లోను ఈ సినిమాను విడుదల చేయనున్నామని అన్నారు. అలాంటి ఈ సినిమాలో కథానాయికగా పరిణీతి చోప్రాను తీసుకోనున్నట్టు వార్తలు బలంగానే వినిపిస్తున్నాయి. చివరికి ఆమెనే ఖరారు అవుతుందేమో చూడాలి. ప్రస్తుతం లింగుసామి దర్శకత్వంలో 'ది వారియర్' చేస్తున్న రామ్ అది పూర్తికాగానే ఈ సినిమా సెట్స్ పైకి వచ్చేస్తాడన్న మాట.






www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు 12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.

2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.

3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.

4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.

5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.

6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.

7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.

8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.

9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.

10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.

11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.

12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.

14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.

15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989